


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha


PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 228 పేజీలు : 10+4 వెల : 6.50

# కరువు కాటకాలు ఇక గతం..
# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో
# కృష్ణా జలాలకు స్వాగతం



## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్




ఆరు జిల్లాల దుర్భిక్షాన్ని పారద్రోలి లక్షలాది ఎకరాలకు సాగునీటిని, కోట్లాది ప్రజలకు తాగునీటిని అందించి, తెలంగాణ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు నేడు ప్రారంభోత్సవం చేస్తారు.

## ప్రపంచంలోనే అతి భారీ మోటార్లు

ఒక్కొక్కటి 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 31 బాహుబలి పంపులు
మరియు ఒక్కొక్కటి 75 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 పంపులు

**12.30 లక్షల** ఎకరాలకు సాగునీరు | **1226 గ్రామాలకు** తాగునీరు | **ఆసియాలోనే అతి పెద్ద** సర్జిపూల్ ఏదుల పంప్ హౌస్ వద్ద

**తాగునీరు: జంట నగరాలకు కలిపి 7.15 టీఎంసీలు | పరిశ్రమల వినియోగానికి 0.33 టీఎంసీలు**

## ప్రారంభోత్సవం

మాన్యశ్రీ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారు నాగర్ కర్నూల్ జిల్లా, **నార్లాపూర్** వద్ద **16, సెప్టెంబర్** న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను ఘనంగా ప్రారంభిస్తారు.

**అనేక ఆటంకాలను అధిగమించి, అవరోధాలను ఛేదించి, కృష్ణా జలాలను పొలాలకు తరలిస్తున్న ఈ రోజు తెలంగాణకు నిజమైన పండుగ రోజు.**

**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం.**

జారీ చేయువారు: స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

# ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు వారి దశను మార్చేందుకు ప్రపంచపు అతి భారీ మోటార్లుతో, దానిని మించిన వజ్రసంకల్పంతో సాధ్యపడిన పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్



భారతదేశంలో త్రాగునీరు, సాగునీరు కోసం దశాబ్దాలుగా పరితపిస్తున్న ప్రాంతాల్లో మరో మార్గంలేక ప్రజలు నిరంతరం ఇతర ప్రాంతాలకు వలసపోయేవారు. **తెలంగాణ ఆవిర్భావంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయినవి.**

గౌరవనీయ తెలంగాణ ముఖ్యమంత్రి, **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారి అపూర్వ నాయకత్వాన భీమ, కల్వకుర్తి, కోయిల్సాగర్ లాంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించబడినవి. క్రమేణా ప్రజల వలసలు ఆగినవి.


ఈ సమయంలో తెలంగాణ యవనికపై ఒక అద్భుత ఘట్టానికి తెరతీయబడింది. తరతరాలుగా నిరాదరణకు గురై, తడారిన గొంతులతో, నెర్రలిచ్చిన భూములతో కళావిహీనంగా మారిన ప్రాంతాల్లో **శ్రీశైలం నుండి కృష్ణా జలాలను ఎత్తిపోసి,** జలసిరి అందించేందుకు, తెలంగాణ ప్రజల భవిష్యత్తును సమూలంగా మార్చేసేందుకు 50,000 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్ఠాత్మకమైన **పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్** ఆవిష్కరించబడింది.

**మొదటి దశ**

70 మండలాల్లోని 1226 గ్రామాలకు తాగునీటి సౌకర్యం

**రెండవ దశ**

6 జిల్లాల్లోని 19 నియోజకవర్గాలలో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు



## ప్రాజెక్ట్ విశిష్టతలు

- 5 లిఫ్ట్ దశలు
- 6 రిజర్వాయర్లు
- 672 మీటర్ల ఎత్తుగల లిఫ్ట్
- 61.57 కి.మీ. పొడవు సొరంగం
- 915.47 కి.మీ. ప్రాథమిక కాలువ
- ఒక్కొక్కటి 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 31 బాహుబలి పంపులు మరియు ఒక్కొక్కటి 75 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 పంపులు

## జల వనరులు

- రోజుకు 1.5 TMC నీరు లిఫ్ట్ చేయబడుతుంది
- 67.52 TMC నిలవ సామర్థ్యాన్ని కలిగివుంది
- పరిశ్రమల వినియోగానికి 0.33 టీఎంసీలు

## లబ్ధిపొందే ప్రాంతాలు

- 1226 గ్రామాలు తాగునీరు పొందుతాయి
- 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు
- నాగర్ కర్నూలు, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, రంగారెడ్డి, వికారాబాద్ మరియు నల్గొండ జిల్లాలకు సాగునీరు అందుతుంది.
- తాగునీరు: జంట నగరాలకు కలిపి 7.15 టీఎంసీలు




## ఈ సంబరానికి కేంద్ర బిందువు నీరే
## ఈ మహోత్సవం జరిగేది నేడే

**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**
తెలంగాణ ప్రభుత్వం.

జారీ చేయువారు: స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 228 పేజీలు : 10+4 వెల : 6.50

**నేడు పాలమూరుకు సిఎం: ఎత్తిపోతలకు ప్రారంభోత్సవం** 7లో

**కవిత పిటిషన్‌పై విచారణ 26కు వాయిదా**



## నేడు రానున్న అమిత్ షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు 15:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటన ఖరారు అయింది. సెప్టెంబరు 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా జరిగే విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు అమిత్‌షా రానున్నారు. అయితే ఈ పర్యటనలో భాగంగా అమిత్‌షా ఒక రోజు ముందుగానే హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. సెప్టెంబర్ 16న రాత్రి 7.55 గంటలకు అమిత్‌షా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. ≫7

**రేపు తుమ్మల కాంగ్రెస్‌లో చేరిక** 7లో

**ప్రాణం తీసిన 'టైమ్'**

**'టెట్' రాసేందుకు వచ్చి పరీక్ష కేంద్రంలోనే కుప్పకూలిన గర్భిణి** 7లో

# బిసి, మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి


శుక్రవారం పార్టీ ఎంపీలతో సమావేశమైన సిఎం కెసిఆర్

### ప్రత్యేక పార్లమెంటు సమావేశాలపై ప్రధాని మోడీకి సిఎం కెసిఆర్ లేఖ

### పార్టీ డిమాండ్లపై బిఆర్ఎస్ ఎంపిలు గళాన్ని గట్టిగా వినిపించాలి

### ఎంపిల సమావేశంలో సిఎం కెసిఆర్ దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** చట్ట సభల్లో 33శాతం బిసి రిజర్వేషన్ బిల్లుతో సహా 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును... రెండింటినీ ఈనెల 18 నుంచి నిర్వహించనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టాలని, శుక్రవారం ప్రగతి భవన్‌లో సమావేశమైన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానిస్తూ ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన శుక్రవారం బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా బిసి (ఒబిసి) బిల్లు,మహిళా బిల్లు,..ఈ రెండు బిల్లులను పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టే దిశగా బిఆర్ఎస్ ఎంపీలు చేపట్టాల్సిన కార్యాచరణ సంబంధిత అంశాలపై పార్లమెంటరీపార్టీ సుదీర్ఘంగా చర్చించింది. మహిళా సంక్షేమం,బిసిల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని,దేశవ్యాప్తంగా వారి హక్కులను కాపాడేందుకు కేంద్రాన్ని ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ తనగళాన్ని వినిపిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ దిశగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో పార్టీ డిమాండ్లను రాజ్యసభ లోక్‌సభలో ఎంపీలు లేవనెత్తాలని సిఎం కెసిఆర్ సూచించారు. తమ గళాన్ని వినిపించాలని దిశానిర్దేశం చేశారు.

**బిసి బిల్లుపై చర్చ... ప్రధాని మోడీకి సిఎం కెసిఆర్ లేఖ**

తమ తమ వృత్తులను తరతరాలుగా నిర్వర్తిస్తూ దేశ సంపద సృష్టిలో కీలక భాగ ≫7

## స్కూలు విద్యార్థులకు అల్పాహారం

### దసరా కానుకగా ప్రకటించిన సిఎం కెసిఆర్

### అక్టోబరు 24 నుంచి అమలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన సిఎం కెసిఆర్ సర్కార్ మరో వినూత్న పథకానికి శ్రీకారంచుట్టింది. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ,విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విద్యార్థుల సంక్షేమం దిశగా మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. దసరా కానుగా ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనుంది. అక్టోబర్ 24 నుంచి రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ప్రభుత్వ ప్రాథ ≫7

## మావోయిస్టు లీడర్ దీపక్ రావు అరెస్టు

### కూకట్‌పల్లిలో పట్టివేత


దీపక్‌రావు అరెస్టును తెలుపుతున్న డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ అగ్రనేత పశ్చిమ కనమల స్పెషల్ జోనల్ కమిటీ, దక్షిణ రీజనల్ బ్యూరో ఇంఛార్జికూడా అయిన కేంద్ర కమిటీ సభ్యుడు సంజయ్ దీపక్ రావు (62)ను రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి), సిబ్బంది సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా అరెస్టుచేశారు. హైదరాబాద్ శివార్లలోని కూకట్‌పల్లి మలేషియన్ టౌన్‌షిప్‌ప్రాంతంలో ఈయనను శుక్రవారం తెల్లవారు జామున అరెస్టు చేసినట్లు డిజిపి అంజనీ కుమార్ ≫8


శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ సభాస్థలిని పరిశీలిస్తున్న అగ్రనేతలు వేణుగోపాల్, ఠాక్రేలతో రేవంత్

## హైదరాబాద్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు

### నేటి సిడబ్ల్యుసి సమావేశానికి అంతా సిద్ధం

**హైదరాబాద్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హైదరాబాద్ సిద్ధమైంది. సిడబ్ల్యుసి, విజయభేరి సభలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నాయకత్వం ఒక్కరొక్కరు భాగ్యనగరం బాటపట్టారు. ఇప్పటికే అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ హైదరాబాద్ చేరుకొని సిడబ్ల్యుసి సమావేశ వేదిక తాజ్ కృష్ణలో ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కెసి వేణుగోపాల్‌కు జైరామ్ రమేష్‌లకు శంషాబాద్ ఏయిర్ పోర్టులో సాదరంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ≫8



వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరికొందరు దీర్ఘకాల వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. ఈ కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వాయుకాలుష్యంతోపాటు నీటి కాలుష్యం, నగరజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వలసవచ్చేవారు పెరిగిపోతుండడంతో సమస్య మరింత జటిలంగా తయారవుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నించినా మరొకపక్క రెట్టింపు స్థాయిలో కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. నిర్దిష్టమైన ప్రణాళిక, ప్లాన్‌లు లేకుండా ఇష్టానుసారంగా కాలనీలు పల్లపుప్రాంతాల్లో కూడా ముఖ్యంగా చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించుకోవడంతో అవి వర్షాకాలంలో కాలుష్యకాసారాలుగా మారుతున్నాయి. నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోజులతరబడి నిల్వ ఉండడంతో దోమలకు స్థావరాలై రకరకాల విషజ్వరాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. దేశంలో ఆరు మెట్రో నగరాలు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్‌లలో జరిపిన ఒకసర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఈ సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు బయటపడింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు నిర్ణీతస్థాయి కంటే అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాయుకాలుష్యం పరిస్థితి మితిమీరిపోతున్నది. నగరశివారుల్లోనూ పరిశ్రమలు, గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. మరొకపక్క పరిశ్రమలు నదులలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక నగరాల్లో నడుస్తున్న వాహనాల ద్వారా వెలువడుతున్న కాలుష్యం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు.1989 నాటి మోటారు వాహనాల చట్టంలోని రూల్‌నెం.115 ప్రకారం నిర్ణీత ప్రమాణాలకు మించి పొగ వదిలే వాహనాలపై జరిమానాలు విధించాలి. అప్పటికీ అదుపు కాకపోతే ఏకంగా వాహనాలను స్వాధీనం చేసుకోవచ్చు. పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగను వదులుతున్న ఏ వాహనమైనా ఈ చట్టపరిధిలోకే వస్తుంది. ఈచట్టాన్ని కచ్చితంగా అమలుచేస్తే అటు రోడ్డు రవాణా సంస్థ కానీ ఇటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వాహనాలు రోడ్లపై తిరిగే అవకాశం లేదు. వాహనకాలుష్యం నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన కాలుష్యనియంత్రణ మండలి కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నది. మరెన్నో చట్టాలు తీసుకొచ్చారు. సవరణలు చేస్తున్నారు. అన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రయోగాలు విఫలమవుతున్నాయే తప్ప ఫలితాలు కానరావడం లేదు. వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్, దుమ్ము,ధూళి పెరుగుతున్నది. వాహనాల సంఖ్య పెరిగేకొద్దీ పర్యావరణం కలుషితమైపోతున్నది.పెట్రోలులో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విష వాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు రకరకాల వ్యాధులకు గురవుతున్నారు.గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో ప్రపంచంలో 132దేశాల కంటే భారత్‌అట్టడుగున ఉన్నట్లు వెలుగుచూసింది. ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలతో చల్లబడిన వాతావరణం, ఎక్కడికక్కడ పేరుకుపోతున్న చెత్తాచెదారం పొంగిపొర్లుతున్న మురుగునీళ్లతో కలవడంతో వాటిని ఆవాసాలుగా చేసుకొని ఉత్పత్తి అవుతున్న దోమలు ప్రాణాంతక వ్యాధులను మోసుకొస్తున్నాయి. భారత్ వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదురెట్లు ఎక్కువగా ఉండడంతో శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు విస్తరిస్తున్నాయి.ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు పరిశోధనలలో స్పష్టమైంది. ఐదేళ్లలోపు బాలబాలికల్లో పద్నాలుగు శాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్న విషయం ఆందోళన కలిగిస్తున్నది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరంఎంతైనాఉంది. సమస్య తీవ్రతనుగుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించి త్రికరణశుద్ధిగా అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

> గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.
>
> పింట్రో



> అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.
>
> ఎసెన్‌బర్గ్



# ప్రజావాక్కు

## ప్రత్యేక సమావేశాలు

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఆ అత్యున్నత సభ డెబ్బై ఐదేళ్ల ప్రయాణాన్ని చర్చించబోతుందని ప్రభుత్వం తెలిపింది. ఇంతవరకూ ఆ ఆకస్మికసమావేశాల ఎజెండా ఏమిటో తెలియకఊహాగానాలు చేస్తున్నవారికి ఈప్రకటనతో స్పష్టత వచ్చిందని భావించలేం. ఇది ఒక అంశం కావొచ్చు గానీ ఇంకా ఏదో మిగిలేఉంది.ఆఖరునిమిషంలో బయటకు వస్తుందన్నది మెజారిటీ అభిప్రాయం.పార్లమెంట్ ప్రస్థానం, విజయాలు, నడకలో మార్పులు అన్నీ చర్చించబోవడం మంచిదే. ఈ సమీక్ష వల్ల ఒకసారి గతమంతా ఫోకస్‌లోకి వస్తుంది. ఒకప్పుడు ఆరోగ్యకరమైనచర్చలు ఎక్కువజరిగేవి. ప్రాముఖ్యత కలిగిన అంశాలు లోతుగా పరిశీలించబడేవి.ప్రభుత్వం పార్లమెంట్‌కి పూర్తి జవాబుదారీగా ఉండేది. చర్చలు ఎంత గంభీరంగా సాగినా ఒకరిపై ఒకరికి గౌరవంఉండేది. హాయిగా హాస్యం, చెణుకులు చర్చల్లో ఇమిడిపోయి వాటి ఆకర్షణ పెంచేవి. మరీ ప్రాముఖ్యమైన అంశాలను కమిటీలు లోతుగా చూసేవి. ఆ దారి నుండి పార్లమెంట్ నేడుపక్కకు జరుగుతోంది. ఆర్థికబిల్లులతోసహా ముఖ్యమైనవి చర్చ లేకుండానే పాస్ అయిపోతున్నాయి. అవరోధాలు, అవాంతరాలు నిత్యకృత్యంగా మారాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వరదలను నియంత్రించలేమా?

మానవ మనుగడకు ప్రకృతి చేసే సవాళ్లల్లో వరదలు ఒకటి. వివిధ రీతుల్లోముంచుకొచ్చే వరదలకారణంగా భూమండలంపై ఎన్నోప్రాంతాలు తల్లడిల్లుతున్నవి. వరదల వల్ల ప్రపంచవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, పర్యావరణంగా నష్టపోతున్నారు.నదుల్లో నీరు కలుషితమవుతుంది. నదులపై ఆనకట్టలు, జలాశయాలు, నదుల అనుసంధానం చేస్తూ నదుల ఒడ్డున ఎత్తైన బలిష్టంగా ఉన్న చెట్లను పెంచడం వలన వరదలను నియంత్రించవచ్చు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## సంక్షేమ తాయిలాలు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి. కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాల వల్ల దీర్ఘకాలిక అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు, కర్నూలు

## సమానదృష్టితో చూడాలి

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఇక నుంచి పార్టీ శ్రేణులు ఎవ్వరూ సనాతనధర్మం గురించి మాట్లాడకుండా ఉండాలని చెప్పడం మంచి పరిణామం. ఇక నుండి ఇతర విషయాలపై దృష్టి సాధించాలంటూ చేసిన సూచన ఆహ్వానించదగినది. ఇదే రీతిగా తన కుమారుడు సనాతన ధర్మంపై చేసిన అభ్యంతరకర మాటలను మొదట్లోనే అదుపు చేస్తే ఇంత రాద్ధాంతం ఉండేది కాదుకదా!తమిళనాడులో కేవలం పెరియార్ అనుచరులే కాకుండా అన్ని మతాల,వర్గాల వారు ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో ప్రభుత్వం అందరిని సమాన దృష్టితో చూడాలి. ఎవరికీ అన్యాయం జరిగినా వారిమతం మనోభావాలు ఎవరితోనైనా ముఖ్యంగా కుమారుడు చేసిన వ్యాఖ్యలు, వారి అనుచరులు ఘోరంగా మాట్లాడడం ముఖ్యమంత్రి వెనకేసుకు రావడం చివరికి ప్రధాన మంత్రి కూడా తీవ్రంగా స్పందించడం జరుగుతుంది. ఇతరులతోసహా ఒక అనవసరమైన పరిస్థితిని తమిళనాడులో సృష్టించి గందరగోళంచేశారు. కానీ నష్టపోయింది, లాభపడింది ఎవరో ముఖ్యమంత్రి ఆత్మావలోకనం చేసుకుంటే ఉత్తమం.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## మూసిన స్కూళ్లను తెరవాలి

తెలంగాణ వస్తే చదువులు,కొలువులు వస్తాయనిఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశే మిగిలింది. ముఖ్యమంత్రి కలగా మొదలుపెట్టిన కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలు ఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులనురేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులు లేవు. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాల్సిందిపోయి ఇంకా దిగజార్చి నాశనం చేయడమంటే ప్రభుత్వ చేతకానితనమే.

-అమృతరాజ్, హైదరాబాద్

## మోడీ ట్రిక్స్

కొద్దిరోజులక్రితం చంద్రయాన్ ఇటీవల జి–20 సమావేశాలు విజయవంతం అయ్యాయి. జమిలి ఎన్నికల ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇండియా పేరు భారత్‌గా మారబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇవన్నీ మోడీ ప్రధానిగా ఉండడంవల్లనే సాధ్యమయ్యాయని గొప్పతనమంతా నరేంద్రమోడీకే దక్కుతుందని బిజెపి ప్రచారం చేసుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేరచరితులతో పెరుగుతున్న దుర్రాజకీయాలు!

***గతంలో ఒకసారి ఈ విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయన స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్ని వజ్రంతో కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాలని జవాబు ఇచ్చారు.***

**దామెర్ల సాయిబాబ**

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశా దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. నేరచరితులను రాజకీయాల్లోకి ప్రవేశించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీలన్నీ రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నిపార్టీలనేతలు ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. మనసులో ఎలావున్నా నేరచరితుల పట్ల వ్యతిరేకవైఖరితో ఉన్నట్లే పార్టీల నేతలు కన్పిస్తున్నారు కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లోకి చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్నవారు కూడా ఎందరో ఉన్నారు. చివరకు ఈ విషయంలో సుప్రీంకోర్టు కూడా నాలుగేళ్ల క్రితం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు కూడా సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్నవారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటు చట్టం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటు వేయాలని పబ్లిక్ ఇన్‌ట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ,మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్ల క్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారతప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ బద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షతో సమాజం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నదని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతేకాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకుపుట్టిస్తుందని రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడి చేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్పశక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందని అంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీ చేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. నానాటికీ అనేక క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో దాదాపు నలభై శాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు తాజాగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, (ఎడిఆర్) నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఇడబ్ల్యు) విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763 సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు వారు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించగా అందులో 306 మంది సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆ సంస్థలు వెల్లడించాయి. వారిలో 194 మంది సిట్టింగ్ ఎంపిలపై అంటే దాదాపు 25శాతంపై హత్య,హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా ఎడిఆర్ పేర్కొంది. లోక్‌సభ, రాజ్యసభలోని ఎంపిల్లో కేరళలోని 29 మందిలో 23మంది (79శాతం), బీహార్‌లోని 56మందిలో 41 మంది(73శాతం), మహారాష్ట్రలోని 65 మందిలో 37 మంది (57 శాతం), తెలంగాణలో 24మందిలో 13మంది (54శాతం), ఢిల్లీలో పది మందిలో ఐదుగురు (50 శాతం) ఎన్నికల్లో పోటీ చేసే

**ఒక్క మాట**

సమయంలో వారు సమర్పించిన స్వీయ ప్రమాణపత్రాల్లో వారిపై క్రిమినల్ కేసులున్నట్లు తేటతెల్లమయిందని ఎడిఆర్ పేర్కొంది. హెచ్చుతగ్గులుగా దాదాపు అన్ని పార్టీలకు చెందిన వారు ఈ జాబితాలో ఉన్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తూనే ఉంది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారోనని జంకు,భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇదిఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించే కొందరి నేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కూడా బయటపెట్టాయి. కానీ ఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈ విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయన స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్ని వజ్రంతో కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాలని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ పార్టీ తరపున పోటీచేసేవారు దుష్టులని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది అక్కడ ఉన్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగాచూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికినూరుపాళ్లు నిజమే. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు.నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుందే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. అసలు నేరచరితులు అంటే ఎవరు?ఆరోపణలకు గురైనవారా? శిక్షలు పడ్డవారా? తదితర ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన జవాబు లేకుండా పోతున్నది.1951లో అమలులోకి వచ్చిన ప్రజాప్రతినిధ్యం చట్టంలోని ఎనిమిదో సెక్షన్‌ప్రకారం నిర్దేశించిన నేరాలకు శిక్షపడినవారు కొంతకాలం పాటు ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఇందులో అనేక నేరాలున్నాయి. లంచగొండితనం, ఎన్నికల్లో అక్రమాలు, అత్యాచారాలు, దొంగరవాణా, మాదకద్రవ్యాల వ్యాపారం వంటి నేరాల్లో శిక్షపడినవారు ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఇలా ఏయే నేరాల్లో శిక్షపడినవారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలు విధించారు. అయితే ఆ తర్వాత చట్టంలో కొన్ని మినహాయింపులు కల్పించారు.దీనిప్రకారం శాసనసభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు శిక్షపడితే మూడు నెలలపాటు ఈ నిషేధం వర్తించదు.ఆ సభ్యుడిపై కోర్టుకు అప్పీలు చేసుకుంటే అది పరిష్కారం అయ్యేంతవరకు నిషేధం వర్తించదు.నాలుగున్నర దశాబ్దాలపాటు కొనసాగిన ఈ మినహాయింపు 1997లో శిక్షపడ్డాక అప్పీలు చేసుకున్నా నిషేధం వర్తిస్తుందని ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వడంతో కొంతలోకొంత మార్పువచ్చింది. ఇప్పుడుతాజాగా అభియోగ దశ నుండే (ఛార్జ్‌షీట్) అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు న్యాయనిపుణులు నివేదిస్తున్నారు. పోలీసు వ్యవస్థ ఎంతటి పతనావస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్న రాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భరపరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థి పార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. అయితే ఛార్జ్‌షీట్ దాఖలైనంత మాత్రాన వారు నిందితులు మాత్రమే కానీ దోషులు కాదని చట్టాలు స్పష్టంగా చెపుతున్నాయి.ఒకవేళ ఛార్జ్‌షీట్‌తోనే అనర్హతవేటుపడే పరిస్థితులే వస్తే దేశంలో ఎన్నివేల మంది నేతలు పోటీకి అనర్హులు అవుతారో వేరే చెప్పక్కర్లేదు. అందుకే ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింతలోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంఉంది. రాజకీయాలకుఅతీతంగా అన్నిపార్టీలనేతలు, ప్రజాస్వామ్యవాదులు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయా ల్లోకిరాకుండా నిరోధించలేకపోతేవారు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటే ప్రజాస్వామ్యం అపహాస్యమవుతుంది. ●

# చెరువుల అభివృద్ధే వరద ముంపు నివారణకు మార్గం!

**దండంరాజు రాంచందర్‌రావు**

హైదరాబాద్ నగరం వరద ముంపు బారినపడకుండా శాశ్వతంగా తగు విధంగా చర్యలు చేపట్టాలి. చిన్నపాటి వర్షం పడినా విశ్వనగరం జలమయమవుతుంది. నగరంలో పడుతున్న వర్షాలకు ట్రాఫిక్‌జామ్ అత్యంత భయంకరంగా ఉంటుంది. గంటల తరబడి ట్రాఫిక్ రద్దీలో వాహనదారులు సతమతమవుతున్నారు. వరద నీటిలో కార్లు ఎలా తేలుతున్నాయో, ద్విచక్ర వాహనాలు ఎట్లా నీటిలో కొట్టుకొనిపోతున్నాయో నగర ప్రజలు కళ్లారా చూస్తున్నారు. జనాభాకు అవసరమైన సౌకర్యాలు తగు విధంగా ఏర్పరచుకుంటూ ముందడుగు వేస్తున్న తరుణంలో వర్షాల వరదల నుండి నగరాన్ని రక్షించుకొనుటకు ప్రణాళికవంతంగా చర్యలు చేపట్టాలి. వర్షాలతో చెరువుల్లోకి నీరు చేరుతుంది. నీటి వనరుల్లోకి చేరే ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు ఉండకూడదు. ప్రస్తుతం వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మేఘాల ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటివి చాలానే జరుగుతాయని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ విషయంలో జాగ్రత్తలు అవసరం. నీటిపారుదల రంగ నిపుణులు 1997, 2000 సంవత్సరాలలో చెరువుల పరిస్థితిని అధ్యయనం చేసి 30 చెరువులను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అందుకు అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో చెరువులను అభివృద్ధి చేశారు. ఫలితంగా వాటికి




ఎలాంటి ముప్పు ఏర్పడడం లేదు. మిగిలిన చెరువులను కూడా ఇదే విధంగా అభివృద్ధిపరచాలి. హైదరాబాద్‌లో దాదాపు 400 చెరువులు పైనుంచి కింది వరకు అనుసంధానించబడి ఉన్నాయి. నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు ప్రవహించాలి. నీటి ప్రవాహ మార్గంలో అభివృద్ధి చేయబడిన నిర్మాణాలు నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు చేరకుండా అంతరాయంగా ఉంటున్నవి. అందుకే నగరంలో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. ఆకస్మిక వరదలను అరికట్టడానికి ఫీడర్ ఛానెల్‌లు, కాలువలను అభివృద్ధి చేయడం పరిష్కార మార్గం. చెరువులను పూర్తిస్థాయి సూచించే రాళ్లను తొలగించబడినవి. ఈ రాళ్లను పునరుద్ధరించేందుకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇంకా చెరువులను శుభ్రం చేయాలి. చెరువులు వంద సంవత్సరాలకుపై నాటివి కాబట్టి గుర్రపు డెక్కలు, నాచు ఇతర విషపు చెట్లుచేమలు విపరీతంగా పెరిగిపోయినవి. పరిశుభ్రం చేయడం వలన చెరువు లోతు పెరుగుతుంది. ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చేస్తుంది. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా చూడాలి. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలి. ఈ చర్యలు తీసుకుంటే హైదరాబాద్ నగరం ఆకస్మిక వరదల ముప్పు నుంచి బయటపడి నగరం మరింత సుందరంగా మారుతుంది. భూగర్భజలాలు పెరుగుతాయి. ఫలితంగా నీటి సమస్య అసలు ఉద్భవించదు. జంటనగరాల ప్రజల దాహార్తిని తీర్చాలంటే ఉస్మాన్‌సాగర్ తరహాలో కనీసం నాలుగు రిజర్వాయర్లు కావాలి. ●

# భూమి రక్షణ కవచాన్ని పరిరక్షించుకుందాం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

భూమిని ప్రమాదకరమైన కిరణాల నుంచి కాపాడే రక్షణ కవచం ఓజోన్. మరి అలాంటి ఓజోన్‌కే రక్షణలేకుండా పోతుండడం బాధాకరం. ఈ విషయం భవిష్యత్ తరాలను భయపెడుతుండడం అత్యంత సహజం. ఓజోన్‌పొర గురించి సైన్స్ విద్యార్థులకు బాగా తెలుసు.మిగిలిన వారికే దీని విలువ గురించి, దీని ప్రభావం గురించి తెలియక చాలా 'పొర'పాట్లు చేస్తున్నారు. వీటిపై అందరికీ అవగాహన కలిగించేందుకు, ఓజోన్ పొరను కాపాడుకోవడంతో పాటు ఇతర బలమైన కారణాల రీత్యా సెప్టెంబర్ 16వ తేదీని ఓజోన్ డేగా నిర్ణయించారు. ఇంతకీ ఓజోన్‌పొర అంటే ఏమిటి? దాన్ని ఎందుకు జాగ్రత్తగా కాపాడుకోవాలో తెలుసుకుందాం. భూమికి రక్షణ కవచంగా నిలిచేది 'ఓజోన్‌పొర' అని సైంటిస్టులు తేల్చారు. ఈ భూమిపై జీవరాశి ఉండటానికి ప్రధాన కారణం ఓజోన్. ఇది భూమి చుట్టూ ఇక గొడుగులా ఆవరించి కవచంలా ఉండి మనల్ని కాపాడుతుంది.ఈ పొర గనుక లేకపోతే భూమి అగ్ని గుండంగా మారి ఉండేది. ఓజోన్ అనేది మూడు పరమాణువులతో కూడిన ఆక్సిజన్ అణువు (ట్రై అటామిక్ ఆక్సిజన్ మాలిక్యూర్).ఇందులో ఉన్న అన్ని ఆక్సిజన్ పరమాణువులు రసాయనికంగా ఒకే లక్షణం ఉన్నవి కావు. కానీ మనం శ్వాసక్రియలో పీల్చే సాధారణ ద్విపరమాణుక ఆక్సిజన్ అణువులో మాత్రం రెండు పరమాణువులు ఒకే విధమైనవి. భూ వాతావరణాన్ని నేల మీద నుండి పైకి పోయేకొద్దీ అక్కడున్న భౌతిక ధర్మాల ఆధారంగా వీటిని కొన్ని పొరలుగా విభజించారు. నేలకు దగ్గరగా 20 కిలోమీటర్ల లోపే ఉన్న పొరను 'ట్రోఫొస్పియర్' అని, 20 కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల మధ్య ఉన్న పొరను 'స్ట్రాటోఎక్స్‌స్పియర్ (స్ట్రాగో ఆవరణం) అని, ఆ తర్వాత 'మీసో స్పియర్', థర్మోస్పియర్, ఎక్సోస్పియర్ అనే పొరలు సుమారు ఐదువందల కిలోమీటర్ల వరకు వివిధ మార్గాల్లో విస్తరించి ఉన్నాయి. మన సాధారణ ఆక్సిజన్ అణువులు స్టాటోస్పియర్లో ఓజోన్ అణువులుగా మారతాయి. ఇంత కీలకమైన పొరకు 1980లో రంధ్రంపడినట్లు సైంటిస్టులు గుర్తించారు. ఆ సమయంలోనే సూర్యకిరణాలు భూమి మీద నేరుగా తాకుతున్న విషయం బయటపడింది.అప్పటి నుండి సైంటిస్టులు దీన్ని పరిరక్షించేందుకు సెప్టెంబర్ 16న దాదాపు 24 దేశాల ప్రతినిధులు మాంట్రియల్ నగరంలో సమావేశమై, ఓజోన్‌పొర రక్షణ గురించి చర్చించారు. ఇందులో సుమారు 100 రకాల రసాయనాల వాడకాన్ని 2030 నాటికి అభివృద్ధి చెందిన, 2040 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పూర్తిగా అరికట్టడమే లక్ష్యం. 1987 సెప్టెంబర్ 16న మాంట్రియల్ ప్రోటోకోల్ పైన ప్రపంచదేశాలు సంతకం చేశాయి. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తేదీగా గుర్తుగా 'ఓజోన్ లేయర్ డే'ని నిర్వహించాలని తీర్మానించారు. భూమి మీద కాలుష్యం దెబ్బతింటున్న కారణంగా ఓజోన్ పొరను పరిరక్షించడం లక్ష్యంగా




ఐక్యరాజ్యసమితి యేటా సెప్టెంబర్ 16న 'ప్రపంచ ఓజోన్‌పొర సంరక్షణ రోజుగా' పాటించాలని 1994లో ప్రకటించింది. సూర్యుని నుండి విడుదలయ్యే సూర్యరశ్మిలో అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ వాటి నుంచి భూమిపై ఉన్న జీవజాలాన్నిరక్షిస్తున్నదే ఓజోన్ పొర. ప్రోటో ఆవరణానికి కింద 15 నుంచి 50 కి.మీ మందంగా ఉండే పొరను ఓజోన్ పొరగా పిలుస్తారు. ఇది అతి నీలలోహిత కిరణాలను వడపోసి సూర్యరశ్మిని భూమిపైకి పంపుతుంది. ఇది భూమి చుట్టూ వేసి గొడుగులా ఆవరించి ఉండి, ఒక కవచంలా కాపాడుతుంది. ఇప్పుడు ఓజోను పొర మానవ తప్పిదాలకు కనుమరుగైపోతుంది. అధిక ఇంధన వాడకం, మితిమీరిన రసాయనాలు ఉపయోగించడం, చెట్లు నరికివేయడం, వంటి అంశాలు ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి. ఈ ఓజోన్ పొరక్షీణత వల్ల మూలకణ, పొలుసల కణ క్యాన్సర్లు, ప్రాణాంతక పుట్టకురుపు, కంటిశుక్లాలు వంటి రోగాల బారిన ప్రజలు పడే అవకాశంఉంది. కాలుష్య కారకాల నుండి ఓజోన్‌ను రక్షించేందుకు ఐక్యరాజ్యసమితి కొన్ని ప్రణాళికలు రూపొందించింది. దానినే మాంట్రియల్ ప్రోటోకోల్ అంటారు. స్ట్రాటోస్పియర్ పొరలో గాలిలోని ఆక్సిజన్ (ఓ2) అణువులు ఓజోన్ (ఓ3) అణువులుగా మారుతుంటాయి. అయితే ఆక్సిజన్ అణువులు ఓజోన్ అణువులుగా మారాలంటే అతినీలలోహిత కిరణాలు కావాలి. సూర్యకాంతిలో దృశ్యకాంతితోపాటు ఎంతో తీవ్రతతో అతినీలలోహిత కాంతి, పరారుణకాంతి కూడా కలిసి ఉంటుంది. అయితే అందులో అతినీలలోహిత కాంతి బాగా శక్తివంతమైనది. కాబట్టి జీవజాతులకు ప్రమాదకరమైనది కూడా. అలాంటి ప్రమాదకర అతినీలలోహిత కాంతిని ఆక్సిజన్ అణువులు శోషించుకోవడం ద్వారా ఓజోన్ అణువులుగా మారతాయి. ఓజోన్‌పొర తనకున్న సహజమందాన్ని ఏదైనా కారణం వల్ల పోగొట్టుకున్నా, లేదా పూర్తిగా వినాశనం చెందిన ఓజోన్ పొరకు చిల్లుఏర్పడింది అంటాం.ఓజోన్ తరిగిపోయే క్రమంలో ఏర్పడేది ఆక్సిజన్ అణువులు, ఆక్సిజన్ నవజాత పరమాణువులు. ఇవి తిరిగి ఓజోన్‌గా మారగలవు. ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతీ నిర్ణయమూ ఓజోన్ పొరను దెబ్బతీస్తోంది.భూతాపం పెరిగినా, వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవే.పాలపై మీగడలా ఈఓజోన్ అనే వాయువు. సమస్యేమిటంటే పెరుగుతున్న భూతాపం వల్ల నానాటికీ ఓజోన్ వాయువు తగ్గిపోతోంది. ఇలాగే పొరవిచ్ఛిన్నం అవుతూపోతే కోట్ల మంది ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నింటిపైనా వ్యతిరేక ప్రభావం పడుతుంది. చర్మంపై తీవ్రమైన సూర్యకిరణాలు పడి కేన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు పిల్లలు పుట్టే అవకాశాలు కూడా తగ్గిపోతాయి. ఓజోన్ పరిరక్షణ కోసం భూతాపాన్ని తగ్గించేందుకు వీలయ్యే అన్ని చర్యలూ చేపట్టాలి. పర్యావరణాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలి. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం బలమైన చట్టాలు తేవాలి. అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాళ్లూ నిర్మించేటప్పుడే 33 శాతం మొక్కలు, చెట్లు పెంచేందుకు స్థలం ఉండేలా నిబంధనలుతేవాలి. సంప్రదాయ ఇంధనవనరుల స్థానంలో సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచడం ద్వారా భూతాపాన్ని తగ్గిస్తూ ఓజోన్‌పొరను కాపాడేందుకు వీలవుతుంది. ●

# మణిపూర్ హింసకు ఇప్పటి దాకా 175 మంది మృతి



**ఇంఫాల్, సెప్టెంబరు 15:** జాతుల మధ్య వైరంతో అట్టుడికిన మణిపూర్‌లో ఇంకా పూర్తిగా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ క్రమంలో రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘర్షణల్లో ఇప్పటివరకు 175 మంది మృతి చెందారని రాష్ట్ర పోలీసు విభాగం వెల్లడించింది. 33 మంది అదృశ్యమయ్యారని, 1,118 మంది గాయపడ్డారని తెలిపింది. చనిపోయిన 175 మందిలో 96 గుర్తు తెలియని మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని పేర్కొంది. మే 3న తమను ఎస్టీల్లో చేర్చారన్న మైతేయ్‌ల డిమాండ్‌కు వ్యతిరేకంగా కుకీలు ఆందోళన చేపట్టడంతో హింసాకాండ మొదలైంది. కొన్నినెలల పాటు అది కొనసాగింది. సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలతో ప్రస్తుతం ఘర్షణలు కాస్త తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రం గణాంకాలను విడుదల చేసింది. వీటి ప్రకారం, 5,172 నిప్పటించిన ఘట నలు చోటు చేసు కున్నాయి. నిరసనకారులు 4,786 ఇళ్లు, 386 ప్రార్థనా మందిరాలకు నిప్పు అంటించారు. రాష్ట్ర ఆయుధగారం నుంచి 5,668 ఆయుధాలను లూటీ చేశారు. వాటిల్లో 1,329 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక భద్రతా బలగాలు 360 బంకర్లను ధ్వంసం చేశారు. మైదాన, పర్వత ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించారు. మణిపూర్ జనాభాలో మైతేయ్‌లు 53శాతం ఉంటారు. వారంతా ఎక్కువగా లోయ ప్రాంతంలో నివసిస్తున్నారు. నాగాలు, కుకీలు, ఇతర తెగలు పర్వతప్రాంతాలకు పరిమిత మయ్యారు.

**మృత దేహాలు మార్చురీలోనే**

# నివేదిక ఇవ్వడం నేరమెలా అవుతుంది?

## ఎడిటర్స్ గిల్డ్ కేసులో సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెం బరు 15:** మణి పుర్ హింస పై ఎడి టర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కమిటీ నివే దిక అంశానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కమిటీలోని సభ్యులపై మణిపుర్ పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను ప్రస్తావించిన సుప్రీం ధర్మాసనం ఇరు వర్గాల్లో శత్రుత్వాన్ని ప్రోత్సహించేదిగా ఏమీ కనిపించడం లేదని అభిప్రాయపడింది. కేవలం నివేదిక ఇవ్వడం నేరంగా ఎలా పరిగణిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేసిన సుప్రీం ధర్మాసనం వారిపై చర్యలు తీసుకోకుండా ఇచ్చిన రక్షణను మరో రెండు వారాలు పొడిగించింది. అంతేకాదు, ఎఫ్ఐఆర్‌ను ఎందుకు రద్దు చేయకూడదో అని పేర్కొంటూ ఫిర్యాదుదారుడి స్పందనను కోరింది. ఎడిటర్స్ గిల్డ్‌కు సంబంధించిన కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నేడు మరోసారి విచారించింది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లుగా వాస్తవంగా కనిపించడంలేదు. క్షేత్రస్థాయిలో పర్యటించిన తర్వాతే నిజనిర్ధారణ కమిటీ నివేదిక ఇచ్చింది. వారిచ్చిన నివేదిక పక్షపాతంగా ఉందని ప్రభుత్వం చెబుతోంది. అది కరెక్టా, కాదా అనే విషయం పక్కనపెడితే ఇది భావ ప్రకటన స్వేచ్ఛ కదా అని సొలిసిటర్ జనరల్‌ను ఉద్దేశిస్తూ సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మరో రెండు వారాలు రక్షణ కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. మణిపుర్‌లో హింస సందర్భంగా ఆ రాష్ట్రంలోని ప్రచారసాధనాలు అనుసరించిన వైఖరిపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా నిజనిర్ధారణ కమిటీని వేసింది. హింసా త్మక ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో ఆగస్టు 7 నుంచి 10 తేదీల్లో పర్య టించిన నలుగురు సభ్యుల బృందం ఓ నివేదిక విడుదల చేసింది. అయితే ఈ నివేదిక ప్రజలను రెచ్చ గొట్టేలా ఉందని పేర్కొంటూ మణిపుర్‌కు చెందిన మాజీ ఇంజినీర్, మరో వ్యక్తి వేర్వేరుగా పిర్యాదు చేశారు. వాటిపై మణిపుర్ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరుతూ ఇజిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ క్రమంలో గత నెలలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తొలుత సెప్టెంబర్ 15 వరకు రక్షణ కల్పించగా తాజాగా మరోసారి పొడిగించింది.

# రామచరిత మానస్ ఓ సైనైడ్

## బీహార్ మంత్రి సంచలన వ్యాఖ్య



**పాట్నా, సెప్టెంబరు 15:** బీహార్ మంత్రి చంద్రశేఖర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రామ చరితమానస్‌ను సైనైడ్‌తో పోల్చి కలకలం రేపారు. హిందీ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్య క్రమంలో ఆయన ప్రసంగించారు. సైనైడ్ కలిపిన ఓ యాభై అయిదు రకాల ఆహార పదార్థాలను వడ్డిస్తే మీరు తింటారా? హిందూ మత గ్రంథాల విషయం కూడా ఇంతే. రామచరితమానస్ గ్రంథం విషయంలో నా అభిప్రాయాలు స్థిరమైనవి. నా జీవితాంతం అవి నిలిచి ఉంటాయి. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా వీటిపై వ్యాఖ్యానించారు. మురుగులో దిగేవారి కులం మారేవరకు దేశంలో రిజర్వేషన్లు, కులగణన అవసరం ఉండి తీరుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై సిఎం నితీశ్‌కుమార్ టార్గెట్‌గా బిజెపి విమర్శలు గుప్పించింది. మంత్రి చంద్రశేఖర్ వరుసగా రామచరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. నితీశ్‌కుమార్‌కు ఇవి వినపడట్లేదా? నితీశ్ నిరంతంగా సనాతన ధర్మాన్ని అవమానిస్తున్నారు.

# కిమ్, పుతిన్ మధ్య ఏ ఒప్పందమూ జరగలేదు!

## స్పష్టం చేసిన క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్



**మాస్కో, సెప్టెంబరు 15:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ రష్యా పర్యటన సందర్భంగా ఎలాంటి ఒప్పందాలు జరగలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎలాంటి అధికారిక ఒప్పందాలపై సంతకాలు చేసే ఆలోచనే ఇరు దేశాలకు లేదని ఆయన పేర్కొన్నారు. దాంతో కేవలం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, కిమ్ మధ్య పరస్పర చర్చలు మాత్రమే జరిగినట్లు తెలుస్తోంది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ గత కొన్నేళ్లుగా ఎవరినీ ఖాతరు చేయడకుండా స్వదేశంలో అణు పరీక్షలు చేయిస్తున్నారు. రకరకాల క్షిపణులను అభివృద్ధి చేసి వాటిని పరీక్షిస్తున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర చేస్తున్న సమయంలోనే కిమ్ రష్యాలో పర్యటించడం, అమెరికా సహా దాని మిత్ర దేశాలను ఆందోలనకు గురి చేసింది. ప్యాంగ్యాంగ్‌లో తయారైన క్షిపణులను మాస్కో సేకరిస్తుందేమోనని అవి అనుమానం వ్యక్తం చేశాయి. ప్రస్తుతం రష్యాలోనే ఉన్న కిమ్ సుఖోయ్ 35 యుద్ధ విమానాలను తయారు చేసే ఫ్యాక్టరీని సందర్శించారు. కొమ్సొమోల్స్క్ ఆన్ అముర్ నగరంలోని విమాన తయారీ ప్లాంట్ రష్యాలోకెల్లా అతిపెద్దది. ఇక్కడ సుఖోయ్ 35తో పాటు పలు రకాల యుద్ధ విమానాలను తయారు చేస్తారని రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్ పేర్కొంది. వ ఎరోవైపు ఉత్తర కొరియాలో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారు. అంతేకాదు ఉత్తరకొరియా ఉపగ్రహ, అంతరిక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు రష్యా తరఫున సాయం చేయడానికి పుతిన్ సానుకూలత వ్యక్తం చేశారు. అక్టోబర్‌లో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా ప్యాంగ్యాంగ్‌ను సందర్శించనున్నారు.

# మెక్సికో పార్లమెంటులో వింత ఆకారాలు.. స్పందించిన నాసా



**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** గ్రహాంతరవాసుల భౌతికకాయాలుగా భావిస్తున్న రెండు వింత ఆకారాలను కొందరు పరిశోధకులు మెక్సికో పార్లమెంటుకు తీసుకొచ్చారు. దీనిపై అమెరికా అంతరిక్ష సంస్థ నాసా తన అభిప్రాయం వ్యక్తంచేసింది. వాస్తవంగా అవి ఏంటో స్పష్టత లేదని, అయితే ఈ విషయంలో పారదర్శకత ముఖ్యమని పేర్కొంది. మెక్సికో పార్లమెంట్‌లో వింత ఆకారాల ప్రదర్శన గురించి మాట్లాడుతూ, 'సామాజిక మాధ్యమాల్లోనే నేను వీటిని చూశాను. ఏవైనా అసాధారణ విషయాలు మీ దృష్టికి వచ్చినప్పుడు వాటికి సంబంధించిన సమాచారం తెలియాలనుకుంటారు. అయితే ఆ ఆకారాలు దేనికి సంబంధించినవో స్పష్టత లేదు. ఏదైనా వింతగా అనిపించినప్పుడు, వాటిని శాస్త్రీయ నిపుణుల ముందుకు తీసుకెళ్లాలి' అని మెక్సికో ప్రభుత్వాన్ని ఉద్దేశించి నాసా ప్రతినిధి సూచన చేశారు. పెరూలోని నజ్కా ఎడారిలో జరిపిన తవ్వకాల్లో 2017లో రెండు విచిత్ర ఆకారాలు బయటపడ్డాయి. అవి గ్రహాంతరవాసులవేనని అప్పటి నుంచి పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు బయటపడ్డ వాస్తవాలను మెక్సికో కాంగ్రెస్ సభ్యులకు తెలియచేసేందుకు, ఆ రెండు ఆకారాలను పరిశోధకులు పార్లమెంటుకు తీసుకొచ్చారు. ఆ వింత ఆకారాలు గ్రహాంతరవాసులవేనని పక్కాగా ఇప్పుడే తాము చెప్పడం లేదన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో..ఉగ్రవాదులకు చైనా ఆయుధాలు

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 15:** భారత్‌లో విధ్వంసం సృష్టించాలని చూస్తున్న దాయాది పాక్ కుతంత్రాలు మరోసారి బయటపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని శిబిరాల్లో ఉన్న ఉగ్రవాదులకు పాక్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ అధునాతన చైనా ఆయుధాలను అందిస్తోందని భారత నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పిస్తోళ్లు, గ్రనేడ్లు, నైట్ విజన్ పరికరాలు తదితర ఆయుధాలను ఉగ్రవాదులకు అందచేస్తున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీటిని చైనీస్ డ్రోన్ల సాయంతో పిఒకేలోకి తరలిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా భారత భూభాగంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులకు డిజిటల్ మ్యాప్ షీట్లు, నేవిగేషన్ సిస్టమ్స్‌ను కూడా అందిస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందినట్లు తెలిసింది. ఇక పిఒకేలో ఉన్న ఉగ్రవాదుల రహస్య సంభాషణలు భారత నిఘా ఏజెన్సీలకు చిక్కకుండా అత్యాధునిక ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ పరికరాలను కూడా ముష్కరులకు అందచేసినట్లు తెలిసింది. ఈ సమాచారంపై నిఘా వర్గాలు దర్యాప్తు సంస్థలను హెచ్చరించినట్లు తెలుస్తోంది.



భారత్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దాయాది ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తోందని గతంలోనూ నిఘా వర్గాలు హెచ్చరించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అప్రమత్తమైన భద్రతా బలగాలు, నియంత్రణ రేఖను దాటుకుని దేశంలోకి ప్రవేశించేందుకు ముష్కరులు చేసే యత్నాలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవల పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఓ లష్కరే తోయిబా ఉగ్రవాది గుర్తుతెలియని దుండగుల కాల్పుల్లో హతమయ్యాడు. అయితే ఈ ఘటనకు ప్రతీకారంగా, లష్కరే అనుబంధ సంస్థ ఉగ్రవాదులు అనంత్‌నాగ్‌లో రెచ్చిపోయారు. ముష్కరులు జరిపిన దాడిలో ఇద్దరు సైనికాధికారులు, ఓ డిఎస్పీ అమరులైన విషయం విదితమే.

# ఉదయనిధి వ్యాఖ్యలకు నిర్మలమ్మ కౌంటర్

## హిందువులపై ఇండియా కూటమి దాడి అంటూ విమర్శ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** సనాతన ధర్మం మలేరియా లాంటిదని, దాన్ని వ్యతిరేకించడం కాదు నిర్మూలించాలంటూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల దుమారం ఇంకా ఆగడం లేదు. ఉదయనిధి వ్యాఖ్యల్ని వాడుకుంటూ ఎన్నికల వేళ హిందూ సెంటిమెంట్‌ను రగిల్చేందుకు బిజెపి సిద్ధమైంది. ఇందులో భాగంగా కేంద్రమంత్రులు, బిజెపి సీనియర్ల వరుసగా ఇది హిందుత్వంపై దాడి అంటూ విమర్శలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పందించారు. డిఎంకెతో పాటు విపక్ష ఇండియా కూటమి సనాతన ధర్మానికి వ్యతిరేకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు విభజనను ప్రోత్సహిస్తున్నట్లు ఉన్నాయని నిర్మల విమర్శించారు. ప్రజల మధ్య వివక్షను రూపుమాపాలని ఆమె సూచించారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే గ్రూపులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోందన్నారు. ఇది సనాతన ధర్మానికి వ్యతిరేకంగా కాదు, సనాతన ధర్మాన్ని నిర్మూలించేందుకే ఈ నిరసన అంటూ ఉదయనిధి చేసిన వ్యాఖ్యల్ని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, సనాతన వ్యతిరేకత డిఎంకె యొక్క ఉచ్చారణ విధానంగా ఆరోపించారు. దానిని తాను స్వయంగా చూశానన్నారు. తమిళనాడులో ప్రజలు కష్టాలు పడ్డారని, భాషా సమస్య వల్ల దేశం మొత్తం అర్థం కాలేదన్నారు. ఎప్పటి నుంచో అది అలాగే ఉందన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా వల్ల మంత్రి అంటే ఏమిటో తెలుసుకోవడానికి అనువాదకుడి అవసరం లేదని నిర్మలమ్మ అన్నారు. 70యేళ్లుగా డిఎంకె ఇలాగా చేస్తోందన్నారు. ఇది కపటత్వం అన్నారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని పేర్కొన్న నిర్మల, ఆయన ప్రభుత్వ పదవిలో చేసిన ప్రమానాన్ని ఉల్లంఘిస్తాడని తెలిసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.

# కర్ణాటక విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక చదవడం తప్పనిసరి!

**బెంగళూరు, సెప్టెంబరు 15:** పాఠశాలలు, కళాశాలల్లో ఉదయం ప్రార్థనా సమయంలో తప్పనిసరిగా రాజ్యాంగ పీఠికను చదవాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు ఈ నియమాన్ని తప్పనిసరిగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీ సమీపంలో రాజ్యాంగ పీఠికను చదివారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం సహా డిప్యూటీ సిఎం డికె శివకుమార్, మంత్రులు జి.పరమేశ్వర, రామలింగారెడ్డి, ఈశ్వర్ ఖండ్రే, కెజె జార్జ్, ఎమ్మెల్యే రిజ్వాన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హెచ్‌సి మహదేవప్ప మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పౌరులందరికీ ఇచ్చిన బహుమతి భారత రాజ్యాంగం అని చెప్పారు. అది న్యాయం, సమానత్వం గురించి నొక్కి చెప్పే పవిత్ర శాసనగ్రంథమని పేర్కొన్నారు. పీఠిక చదవడం వెనుక ఓ ముఖ్యమైన ప్రయోజనం ఉందన్న ఆయన ఏ పునాదులపై మనదేశం నిర్మితమైందో విద్యార్థులంతా తెలుసుకునే వీలుందన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను పౌరులు నిర్వర్తించాలి. అందుకే పాఠశాలలు, కళాశాలల్లో రాజ్యాంగ ప్రవేశికను చదవడం తప్పనిసరి చేశాం. దాంతో పిల్లలకు రాజ్యాంగ విధుల గురించి తెలుస్తుంది. ఏ ఆదర్శాలు, సూత్రాల ఆధారంగా రాజ్యాంగం రూపొందించారో అవగాహన వస్తుందని చెప్పారు.



# సుఖోయ్-35 ప్లాంట్‌కు కిమ్

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 15:** రష్యా పర్యటనలో భాగంగా సుఖోయ్-35 యుద్ధ విమానాలను తయారు చేసే ఫ్యాక్టరీని ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్న సందర్శించారు. కొమ్సొమోల్స్క్ అనే అముర్ నగరంలోని విమాన తయారీ ప్లాంట్ రష్యాలోకెల్లా అతిపెద్దది. ఇక్కడ సుఖోయ్-35తో పాటు పలు రకాల యుద్ధ విమానాలను తయారు చేస్తారని రష్యా పేర్కొంది. ఇరు దేశాలు సైనిక సహకారంపై ఒప్పందం చేసుకునేందుకు ఈ పర్యటన జరుగుతోంది. కిమ్ తన పర్యటనలో భాగంగా రష్యా తూర్పు నగరమైన వ్లాదివాస్తోక్‌ను కూడా సందర్శించనున్నారు. అక్కడ రష్యా పసిఫిక్ దళం శక్తి సామర్థ్యాలను స్వయంగా పరిశీలించనున్నారు. మరోవైపు ఉత్తర కొరియాలో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అక్టోబర్‌లో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా ప్యాంగ్యాంగ్‌ను సందర్శించనున్నారు. అంతేకాకుండా ఉత్తర కొరియా ఉపగ్రహ, అంతరిక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు రష్యా తరఫున సాయం చేయడానికి పుతిన్ సానుకూలత వ్యక్తం చేశారు.

# నిఫా వైరస్ నియంత్రణకు రూ.100కోట్లు: కేంద్రం

**తిరువనంతపురం, సెప్టెంబరు 15:** కేరళలో కలకలం సృష్టిస్తున్న నిఫా వైరస్‌పై కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వైరస్ నియంత్రణకు రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. కేరళలోని వివిధ జిల్లాల్లో ఉన్న లేబరేటరీలను ఈ నిధులు విడుదల చేస్తూ వైరస్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. వైరస్ నిర్ధారణ పరీక్షలతో పాటు బాధితులకు అవసరమైన చికిత్స అందించడం, వైరస్ నియంత్రణ చర్యలకు ఈ నిధులు ఉపయోగించాలని అధికారులకు మంత్రి సూచించారు. కరోనా మహమ్మారి వ్యాప్తితో కేంద్ర ఆరోగ్య శాఖ చాలా పటిష్టంగా తయారైందని, దేశంలోని ఏ మారుమూల పల్లెలో అయినా ఎలాంటి వైరస్ బయటపడినా వెంటనే తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామని మంత్రి చెప్పారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ కమాండ్‌సిస్టం ద్వారా వైరస్ ఉనికిని వెంటనే తెలుసుకోగలుగుతున్నట్లు వివరించారు. కేరళలో నిఫా వైరస్ నియంత్రణకు జిల్లా స్థాయిలో ఇప్పటికే ఉన్న ల్యాబ్‌లకు అదనంగా మరిన్ని కొత్త ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేరళలో తాజాగా మరొకరికి నిఫా వైరస్ సోకినట్లు గుర్తించామని మంత్రి మాండవీయ తెలిపారు. దీంతో కేరళలో నిఫా బాధితుల సంఖ్య ఆరుకు చేరిందన్నారు. వైరస్ బారినపడి ఇప్పటికే ఇద్దరు చనిపోయారని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిఫా వైరస్ నియంత్రణకు మెరుగైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైరస్ కేసులు బయటపడ్డ గ్రామాలతో పాటు చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల్లో కంటైన్‌మెంట్ ప్రకటించామని మంత్రి చెప్పారు. వైరస్ వ్యాప్తి విషయంలో ప్రభుత్వాలు అలర్ట్‌గా ఉన్నాయని, ప్రజలు భయాందోళనలకు లోనవ్వాల్సిన అవసరం లేదన్నారు.

# 20న రైల్వే పెన్షన్ అదాలత్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉద్యోగ విరమణ గావించిన పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించే నిమిత్తం ఈ నెల 20న ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రైల్వే బోర్డు 20న, దేశ వ్యాప్తంగా నేపథ్య పెన్షన్ అదాలత్‌ను నిర్వహించాలని, రైల్వేజోన్లకు ఆదేశించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన లింకును త్వరలో తెలియజేస్తామని తెలిపారు. జూన్ 30లోగా ఉద్యోగ విరమణ గావించిన వారికి పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లను అలాగే మార్చి 31 నాటికి స్వచ్ఛంద పదవీ విరమణ సంబంధించిన పేమెంట్ ఆర్డర్‌లను జారీ కాని వారికి, 31 నాటికి సర్వీసులో మృతి చెందిన కుటుంబాలకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లు ముఖ్యమైన అంశాలను పరిష్కరించేందుకు ఈ 20న పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నారు.

# ఎఎన్‌యు విసి రాజశేఖర్‌కు బెస్ట్ విసిగా అవార్డు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు15,** ప్రభాతవార్త: ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్‌కు వైస్ ఛాన్సలర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ముంబాయిలోని టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ సంస్థ ఇండియా ఎడ్యుకేషన్ ఫోరం, ఇండియా ఎంప్లాయర్ ఫోరంలు సం యుక్తంగా మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్-2023కు వీసి రాజశేఖర్‌ను ఎంపికచేసింది. ఈనెల 8వ జరి గిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాజశేఖర్‌ను అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు శుక్రవారం వర్సిటీకి వచ్చి వీసి రాజశేఖర్‌కు అవార్డును అందజేశారు. అవార్డు ఎంపికకు పరిశ్రమ నిపుణలతో కూడిన స్వతంత్ర సంస్థ జ్యూరీ ప్యానెల్, విద్యా, ఉపాధి ప్రయత్నాల పట్ల నిరంతర నిబద్ధత, విద్యా ర్థుల జీవితాలపై ప్రభావం చూపినందుకు అవార్డును అందజేశారు. అవార్డును వ్యక్తిగత శ్రేష్ఠత, ఆవిష్కరణలు, విద్యా, ఉపాధి నైపుణ్యం రంగాలలో ఆదిపత్యం కనబరిచిన వారికి అవార్డును అందిస్తారు.

ఈసందర్భంగా టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ వ్యవస్థాపకుడు, సిఇఓ శాంతను రూజ్ మాట్లాడుతూ విద్యా ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడంలో వ్యక్తులు, సంస్థలు చేసిన ప్రయత్నాలను గుర్తించి వారిని సన్మానించడం జరుగుతుందన్నారు.

# గాట్విక్ ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసుల రద్దు - సేవలకు అంతరాయం



**లండన్, సెప్టెంబరు 15:** ఇంగ్లాండ్‌లోని లండన్ మహానగరంలో గాట్విక్ అంతర్జాతీయ విమానాశ్రయ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో భారీగా విమానాలు నిలిచిపోయాయి. ఇప్పటికే 22 విమానాలను రద్దుచేసినట్లు షార్ట్ నోటీస్ వెలువరించింది. దీంతోపాటు ఈ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన వందలాది విమానాల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని ఫ్లైట్ రాడార్ 24 పేర్కొంది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ కొరత కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. దీంతో నాట్స్ (నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్) ప్రయాణికులకు క్షమాపణలు తెలిపింది. శుక్రవారం ఉదయం నాటికి పరిస్థితి సాధారణ స్థితికి చేరుతుందని తాము ఆశిస్తున్నట్లు గాట్విక్ విమానాశ్రయం ఓ ప్రకటనలో పేర్కొంది.' నాట్స్ ఎయిర్ ట్రాఫిక్ సేవలు అందించడంలో ప్రపంచ స్థాయిలో పేరున్న సంస్థ. లండన్‌లోని గాట్విక్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ శ్రమను సీనియర్ మేనేజ్‌మెంట్ గుర్తించింది. వేగంగా పునరుద్ధరించడానికి వీలైన ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ టవర్ నిర్మించడానికి నాట్స్‌తో కలిసి పనిచేస్తున్నాం. సమస్యలను వీలైనంత తగ్గించడమే లక్ష్యం' అని విమానాశ్రయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆగస్టు చివరి వారంలో యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్‌లో సమస్యను గుర్తించి కొన్ని గంటల్లోనే దీనిని సరిచేశారు. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమేటిక్ వ్యవస్థలో సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కొన్ని రోజుల పాటు ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ ఘటన జరిగి రెండు వారాలైంది. ఈ నేపథ్యంలో మరోసారి గాట్విక్‌లో ఇబ్బంది మొదలు కావడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description / Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E0323O0180- Procurement of ECG machines and Foetal Monitors with 2 years warranty and 3 years CMC for use at various SCCL Hospitals - 27.09.2023 -17:00 Hrs. |
| E0323O0177- Procurement of Rubber Goods for use at our Hospitals on RC basis for a period of 2 years - 29.09.2023 - 17:00 Hrs. |
| E0323O0184- Procurement of Disposable Syringes with Needles,',.Disposable Needles, Disposable Spinal Needles on RC basis to use SCCL Hospitals for a period of 2.years - 29.09.2023 - 17:00 Hrs. |
| E0323O0186- Procurement of Laboratory equipment with 2 years warranty and 3 years CMC for use at various SCCL Hospitals - 29.09.2023 - 17:00 Hrs. |
| E1723O0174- Procurement of HP Ink bottles for HP 750 all in color ink jet printers and EPSON 008 Ink bottles for EPSON M15180 MFP A3 Printers through Rate contract for a period of 2 years - 29.09.2023 - 17:00 Hrs. |
| E0723O0165- Procurement of safety capital items like Manikin Cpr Resuscitation Kit, Laser Probe For Temp Measurement, Gas Stove Big Size Individaul, Battery Operated Drill Machine 600w 36v, Demolition Hammer, Digital Electronic Weighing Scale 150kgs For Mrs, Rg-2 - 29.09.2023 - 17:00 Hrs. |
| EI 8230O197- Drilling and Geophysical logging works in SOUTH SIDE OF ALP AND DIP SIDE OF RGOC-II BLOCK situated in Ramagundam Coal belt of Godavari Valley Coal field, Peddapalli District, Telangana State - 07.10.2023 - 17:00 Hrs. **General Manager (Material Procurement)** |

| NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time. |
|---|
| CRP/CVL/BPA/TN-33/2023-24, Dt.12.09.2023- Maintenance of Goleti CHP Siding (MSCA) served by Asifabad Road Railway Station on Khazipet- Ballarsha Section of SC Railways for Two years period i.e., 2023-24 & 2024-25 in Bellampalli Area, KumramBheem - Asifabad Dist., Telangana State, Rs.63,26,508/- - 19.09.2023 - 4.30 P.M. **General Manager (Civil)** |
| CW/STPP/E-06/T-10/2023-24, Date: 07.09.2023- Construction of .29 nos. Rain water harvesting structures with Borewells at STPP, Jaipur (V&M), Mancherial District Telangana State. Rs.35,40,230/- 25.09.2023 - 4.30 P.M. **Addl. General Manager (Civil)/STPP** |
| CW/RD/e-37/2023-24- M & R and other miscellaneous civil works at Projectoffice complex, Base work shop and Guest house at JVROCP Mine Sathupally Kothagudem area for the year 2023-24. Rs. 40,10,147/- - 22.09.2023 - 4:30 PM. **General Manager (KGM)** |
| PR/2023-24/ADVT/M P/CVL/STPP/KGM/44 |
| DIPR.No.6717-PP/CL/Advt/1/2023-24, Dt: 15.09.2023 |

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
PUB/1052

**ఆసక్తి వ్యక్తీకరణ (EOI)**

దక్షిణ మధ్య రైల్వే, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, గుంటూరు డివిజన్, గుంటూరు వారు భారత రాష్ట్రపతి తరపున అసలైన రైల్వే ప్రయాణీకులకు ఇరవై నాలుగు గంటల అత్యవసర వైద్య సేవలను అందించడానికి, రైల్వేలకు లైసెన్సు ఫీజు చెల్లింపుపై 15.10.2023 నుండి 14.10.2028కు ఐదు సంవత్సరాల కాలానికి గుంటూరు (GNT), నడికూడి (NDKD), చిట్యాల (CTYL) మరియు నల్గొండ (NLDA) స్టేషన్‌ల వద్ద **ఎమర్జెన్సీ మెడికల్ రూమ్ (EMR) ఫార్మసీతో** నిర్వహణ నిమిత్తం ప్రొఫెషనల్ గ్రూప్‌ల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ఆహ్వానిస్తున్నారు.

**పని యొక్క పరిధి:**

1) **ఎమర్జెన్సీ మెడికల్ రూమ్ (EMR) ఫార్మసీతో** ఏర్పాటు, ప్రాథమిక ఆశయం పైన నిర్దేశింపబడిన రైల్వే స్టేషన్‌లలో అసలైన ప్రయాణీకులు, వారి రైలు ప్రయాణాలలో గాయపడినట్లయితే వారికి ఉచితంగా "ప్రాథమిక చికిత్స వైద్య సహాయం" అందించడం, అవసరమైతే వారికి తదుపరి చికిత్స నిమిత్తం యుక్తమైన ఆసుపత్రికి తరలించే ఏర్పాటు నిర్వర్తించడం.

2) **ఎమర్జెన్సీ మెడికల్ ప్రొవైడర్ (EMSP)**, ఇతర అసలైన రైల్వే ప్రయాణీకులు/కమ్యూటర్స్‌కు కన్సల్టేషన్ ఫీజులు చెల్లింపు సౌకర్యంపై ఎవరైతే ఈ సదుపాయం పొందదలచుకున్నారో వారికి ప్రైవేట్ కన్సల్టెన్సీ అందించే ఏర్పాటు చేస్తుంది.

ఆసక్తి గల పార్టీలు వారి ప్రతిపాదనలను నిర్దేశిత నమూనా ఫార్మేట్‌లో (అనుబంధం-1) దాఖలు చేయవలెను.

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.scr.indianrailways.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

ఏ సందేహాలకైనా చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, డివిజనల్ రైల్వే హాస్పిటల్, గుంటూరు-522001 వారి కార్యాలయాన్ని సంప్రదించండి.

మొబైల్ నం: 9550684889

**టైమ్ లైన్**

1) ఆసక్తి వ్యక్తీకరణ (EOI) జారీ: 25.09.2023 తేదీ నుండి.
2) కార్యాలయ స్థలం: చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయం, డివిజనల్ రైల్వే ఆసుపత్రి, రైల్వే స్టేషన్ దగ్గర, రైల్వే ఇనిస్టిట్యూట్ ఎదురుగా, సాంబశివపేట, గుంటూరు.
3) ప్రతిపాదనలు దాఖలు చివరి తేది: 10.10.2023 మ.15.00 గం. సమయం వరకు.
4) ప్రతిపాదనలు తెరుచు తేది: 10.10.2023 సా.16.30 గం. వద్ద.

A1458 — చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ గుంటూరు

# విద్యుత్ రంగంలో ఎనలేని విజయాలు సాధించాం



జిటిఎస్ కాలనీలోని ఆడిటోరియంలో జరిగిన ఇంజినీర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

## కేంద్ర విద్యుత్ మంత్రి చెప్పేవన్నీ అసత్యాలే
### మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ చెప్పినవన్నీ వచ్చి అబద్ధాలేనని వీటిని ప్రజలు సమ్మేస్థితిలో లేరని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తెలియజేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకుని వెంగళరావునగర్ జీటీయస్ కాలనీలోని జెన్‌కో ఆడిటో రియంలో శుక్రవారం ఇంజినీర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నేతృత్వంలో విద్యుత్ రంగంలో ఎనలేని విజయాలు సాధించినట్టు పేర్కొన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకుపోతూ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. తలసరి ఆదాయంలో విద్యుత్ వినియోగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. విద్యుత్ రంగంలో కనిపిస్తున్న విజయాలు చూసి అనేక మందికి ఈర్ష్య కలుగుతోందని, కేంద్రంలోని పెద్దలు ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈదేశం పట్ల వారికి ప్రేమ లేకపోగా వారు చేసే పనుల వల్ల దేశాభివృద్ధికి భంగం వాటిల్లుతుందని చెప్పారు. కేంద్రమంత్రి ఆర్‌కె.సింగ్ మాట్లాడుతూ తెలంగాణాకు తిరిగి చెల్లించే ఆర్థికస్తోమత లేకపోవడం వల్ల అప్పుడు ఆపేశామని అనడం అతిపెద్ద అబద్ధమన్నారు. ఈ శబ్దాకాలంలోనే అతిపెద్ద అబద్ధమన్నారు. ఎక్కడా కూడా నెల కూడా అప్పు ఆపిందిలేదని, ఏరంగంలో అపుడు తీసుకున్నా సకాలంలో చెల్లించే రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. అందువల్లనే బ్యాంకులు ముందుకు వచ్చి మేము అప్పులు ఇస్తా మంటూ క్యూ కడుతున్నాయన్నారు. కేంద్రం నాయకత్వంలో ఉన్న రాష్ట్రాల్లో అప్పులు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇవ్వకపోగా ఆర్థిక సంస్థలు ముందుకు వచ్చి తెలంగాణ రిపేమెంట్ బాగుందని, చెబుతున్నప్పటికి వారిని బెదిరిస్తున్న దుర్మార్గం కేంద్ర ప్రభుత్వాని దేనన్నారు. టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ ఎమ్‌డి జి.రఘుమారెడ్డి మాట్లాడుతూ 2014లో 1.05లక్షల నుంచి 1.47 లక్షల వరకు కన్స్యూమర్స్ పెరిగాయని అన్నారు. మనం ఉత్పత్తిచేసే విద్యుత్‌లో 10శాతం లాస్‌కాగా 30శాతం వ్యవసాయ రంగానికి పోగా మిగిలిన 60శాతం మీటర్ రీడింగ్స్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో విద్యుత్ దౌర్జన్యం జరుగుతున్నట్టు తెలుస్తుందని, దానిని గుర్తించి దౌర్జన్యాన్ని అరికట్టాలని సూచించారు. ఏదైనా గ్రామంలో విద్యుత్ లైన్లు లూజుగా ఉన్నాయని ఫోన్లు చేస్తే తక్షణమే స్పందించాలని, అలాగాకుండా మన నిర్లక్ష్యం కారణంగా ఎవరైనా మృతిచెందితే అది మనం చేసే హత్యకిందకే వస్తుందని తెలియజేశారు. అందువల్ల అధికారులు గాని, సిబ్బందిగాని నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని సూచించారు. కేంద్రం ఇప్పటికైనా ఈ అబద్ధాలను మానుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ అధికారుల సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఏ.గోపాల్‌రావు మాట్లాడుతూ సంస్థ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా సాగాలంటే ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ఇందుకోసం ఈ సంస్థ మీది,మాది, మనందరిది అనే మైండ్‌సెట్‌ను కలిగి ఉండాలని, ఇందుకోసం ఈసంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ కమిట్‌మెంట్‌తో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీఎస్‌పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రత్నాకర్‌రావు, పి.సదానంద, అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ.వెంకట నారాయణరెడ్డి, నేతలు కిరణ్‌కుమార్, వై.రాంబాబు, కె.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

## తోడుదొంగల పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిని
## వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలి
### టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తోడుదొంగలైన బిఆర్ఎస్, బిజెపి పార్టీలను వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పిలుపునిచ్చారు. తోడు దొంగలైన బిఆర్ఎస్, బిజెపిలపై ఇకనైనా తిరగబడదాం.. తరిమికొడదాం.. మన బతుకులు మార్చుకుందాం అనే నినా దంతో చేపట్టిన కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన మహేశ్వరం నియోజకవర్గంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మంద మల్లమ్మ చౌరస్తాలోని రంగారెడ్డి జిల్లా కార్యాలయం వద్ద నుండి జిల్లెలగూడ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించి స్వయంగా గోడలపై బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తోడుదొంగలంటూ పోస్టర్లు అతికించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తాలేని రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలను భూస్థాపితం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలో ఒక పేపర్‌కు బదులు మరో పేపర్

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** టెట్ పరీక్షలో ఒక పేపర్‌కు బదులు మరో పేపర్ ఇచ్చిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది. సిరిసిల్ల పట్టణంలో సిద్దార్థ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన టెట్ పరీక్ష కేంద్రంలో ఒక పేపర్‌కు బదులు మరో పేపర్‌ను ఇన్విజిలేటర్ ఇచ్చారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో పేపర్‌ఇచ్చిన 40 నిమిషాల తరువాత పొరపాటును గుర్తించి అభ్యర్థులకు మరో పేపర్ ఇచ్చారు. సైన్స్‌కు బదులు ఎన్విరాన్‌మెంట్ సైన్స్ పేపర్‌ను ఇచ్చినట్లు పలువులు విద్యార్థులు తెలి పారు. ఆలస్యంగా పొరపాటు చేసినట్లు గుర్తించిన అధికారులు వెంటనే మరో పేపర్‌ను ఇచ్చి రాయడానికి మరో 40 నిమిషాలు సమయం ఇచ్చారు. ఉపా ద్యాయ అర్హతపరీక్ష రాస్తున్న అభ్యర్థులు కొద్దిసేపు ఆందోళనకు గురయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం

## కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే
## దేశం రావణకాష్టంలా మారుతుంది
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న బిజెపికి ఇటు రాష్ట్రంలో అటు దేశంలో భవిష్యత్ లేకుండా చేయడమే సిపిఎం లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమవీరుల సంస్మరణ సభలో అయన పాల్గొని మాట్లాడారు. బిజెపితోపాటు ఆ పార్టీకి దగ్గరయ్యే శక్తులను రాబోయే ఎన్నికల్లో ఓడిం చడమే ధ్యేయమన్నారు. తెలంగాణలో మతం పేరిట గొడవలు సృష్టించి రాజకీయాలు చేయడానికి బిజెపి కుట్రలు చేస్తున్నదన్నారు. తిరిగి దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే దేశం దేశంలాగా ఉండదని రావణకాష్టంలా మారడంతోపాటు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పూర్తిగా కాలరాస్తుం దన్నారు. ముస్లింలను, క్రైస్తవులను అణిచివేయడమే బిజెపి సిద్ధాంతమన్నా రు. తెలంగాణ సాయుధ పోరాట యోధులుగా 2024లో బిజెపిని అధికా రంలోకి రానివ్వమన్నారు. దేశంలో కాంగ్రెస్‌ను పక్కనపెట్టి బిజెపిని ఓడించ లేమన్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఏనాడు ఎన్నికలు, సీట్ల కోసం అరాట పడవని ఆ పార్టీల నాయకులు పేదల సమస్యలపై పోరాటాలు చేస్తారని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. బిఆర్ఎస్, బిజెపి ఒకటే అన్న ఆరోపణలను ముస్లింలు నమ్మితే బిఆర్ ఎస్‌కు ముస్లింలు పూర్తిగా దూర మవుతారని అప్పుడు సిఎం కెసిఆర్ ఖేల్ ఖతం అవుతుందన్నారు. మును గోడు ఉపఎన్నికలో బిఆర్ఎస్‌కు మద్దతునిచ్చి తెలంగాణలో బిజెపికి భవిష్యత్ లేకుండా చేశామన్నారు.


ఛాయాచిత్రాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న డా.కె.నారాయణ

## తెలంగాణ సాయుధ పోరాటం దేశ చరిత్రలో మరిచిపోలేని ఘట్టం
### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** నిరంకుశ నైజాం సైన్యం, రజా కార్లు, భూస్వాములపై తుపాకులు ఎక్కుపెట్టి కమ్యూనిస్టులు నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో మరిచిపోలేని ఘట్టం అని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ చెప్పారు. నాటి తెలంగాణ భూస్వాములకు, దేశ్ ముఖ్‌లకు, జాగీర్ధార్‌లకు, దేశ్‌పాండేలకు వ్యతిరేకంగా గ్రామాల్లో వెట్టి చాకిరి నిర్మూలన, కౌలుదారులకు న్యాయపరమైన కౌలు, వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లు పెంచడం, చిన్న సన్నకారు రైతుల పంటలు భూస్వాముల పాలుకాకుండా కాపాడటం, దున్నేవాడికే భూమి ఉండాలనే నినాదంతో సిపిఐ తిరుగుబాటు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం 75 వసంతాల వజ్రోత్సవాలలో భాగంగా హైదరా బాద్‌లోని గన్‌పార్కు ఎదుట సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఏర్పాటు చేసిన తెలం గాణ రైతాంగా సాయుధ పోరాట ఛాయచిత్రాల ప్రదర్శనను నారాయణ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖకు ఫిక్కీ స్మార్ట్ పోలీసింగ్ అవార్డు


ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫిక్కీ స్మార్ట్ పోలీసింగ్ అవార్డు అందుకుంటున్న సిఐడి చీఫ్ మహేష్‌భగవత్

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పోలీసు విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచే విభాగాలకు ఏటా ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కి) ఇచ్చే స్మార్ట్ పోలీసింగ్ అవార్డును 2022 యేడాదికి గానూ నాటి రాచకొండ పోలీసు విభాగానికి దక్కింది. ఈ అవార్డును ప్ర స్తుతం సిఐడి చీఫ్‌గా వున్న నాటి రాచకొండ కొత్వాల్ మహేష్ భగవత్ శుక్రవారం నాడు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫిక్కి నిర్వాహకుల నుంచి అందుకున్నారు. స్మార్ట్ పోలీసింగ్ అవార్డుకుగానూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలతో పాటు పారా మిలటరీ బలగాల సహా 117 సంస్థలు ఎంట్రీలు పంపగా ఇందులో 2017లో రాచకొండ పోలీసులు బాలల భద్రతకు సంబంధించి చేబట్టిన కార్యక్రమానికిగానూ ఈ అవార్డు దక్కిది. అప్పట్లో ఇటుక బట్టీల్లో పనిచేసిన ఒడిషాకు చెందిన 370 మంది బాల కార్మికులకు రాచకొండ పోలీసులు విముక్తి కల్పించి వారికి చదువు సంధ్యల ఏర్పాట్లు చేశారు. ఇందుకుగానూ జిల్లా పౌర విభాగాలు కూడా సహకరిం చాయి. కాగా స్మార్ట్ పోలీసింగ్ అవార్డును ఫిక్కితో పాటు వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రధానం చేసింది. ఈ సంస్థను పద్మశ్రీ అవార్డు గ్రహీత బి ఎస్ఎఫ్ మాజీ డిజి ప్రకాష్ సింగ్, సిఐ ఎస్ఎఫ్ విశ్రాంత స్పెషల్ డిజి మంజరీ జరుహార్, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి మాజీ జాతీయ భద్రతా డిప్యూటీ సలహాదారు అరవింద్ గుప్తాలు నిర్వహిస్తున్నారు. అవార్డు ప్రధాన కార్యక్రమంలో వీరు కూడా పాల్గొన్నారు. కాగా స్మార్ట్ పోలీసింగ్ అవార్డు అందుకున్న సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌ను డిజిపి అంజనీ కుమార్ అభినందించారు.

# గజ్వేల్ గడ్డనుండే సిఎం కెసిఆర్ పోటీ

## లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం
## మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం
## మంత్రి హరీశ్‌రావుకు తీర్మానపత్రం అందజేసిన మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం

**గజ్వేల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి కారనజన్ముడని, రెండు పర్యాయాలు గజ్వేల్ నుండే ప్రాతినిధ్యం వహించి ముఖ్య మంత్రిగా రాష్ట్రానికి సారథ్యం వహించడం గజ్వేల్ గడ్డ, ఇక్కడి ప్రజానీకం ఎప్పుడూ మరిచిపోదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొ న్నారు. శుక్రవారం గజ్వేల్- ప్రజ్ఞా పూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళితో పాటు పాలకవర్గం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గంలో నిర్వహించిన సమావేశంలో సిఎం కెసిఆర్ మూడోసారి గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా నిలబడి మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తీర్మానం చేసిన పత్రాన్ని మంత్రికి అందించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ను దేశానికే తలమాణికంగా మార్చారన్నారు. గజ్వేల్ నియో జకవర్గం చరిత్రలో నిలిచిపోయిందని మంత్రి హరీష్‌రావుకు విన్నవించారు. ముచ్చటగా మూడోసారి శాసనసభ్యునిగా పోటీచేయాలని కోరుతూ వారి గెలుపుకు గజ్వేల్ నియోజకవర్గ ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్‌కు బ్రహ్మరథం పట్టడానికి లక్ష పైచిలుకు మెజార్టీ అందిస్తామని, సారు కారు సర్కార్ అనే విధంగా మా పాలకవర్గం ముందు వరుసలో ఉంటుందని మంత్రికి తెలిపారు. మంత్రి ఆలోచన విధానానికి సంఘటితంగా పాలకవర్గం ఇక్కడి ప్రాంత నాయకత్వాన్ని, కార్యకర్తలను, నియోజకవర్గ స్థాయి పెద్దలను కలుపుకొని పనిచేస్తామని తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడానికి అన్ని వార్డులలో అవసరమగు సిసి రోడ్లు పూర్తి చేయడానికి, అలాగే రెండవ దశ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించుటకై అవసరమగు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి విషయంలో మంత్రి హరీశ్‌రావు స్పందించి సిఎం కెసిఆర్‌తో మాట్లాడి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించి ప్రత్యేక నిధులు విడు దల చేయిస్తానని హామీ ఇచ్చారు. సిఎం కెసిఆర్‌ను ఎన్నుకునేం దుకు తీర్మానం చేయడం అభి నందనీయమని మంత్రి హరీశ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, బబ్బూరి రజితగౌడ్, మామిడి విద్యారాణి శ్రీధర్, రహీం, అత్తెల్లి శ్రీనివాస్, షహనాజ్ సమీర్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బాలేష్, దుంబాల లక్ష్మి కిషన్‌రెడ్డి, వంటేరు గోపాల్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, గంగిశెట్టి రాజు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి హరీశ్‌రావుకు తీర్మానపత్రం అందజేస్తున్న చైర్మన్ రాజమౌళి

# నిలోఫర్ ఆసుపత్రిలో ఆర్నెల్ల బాలుడు అపహరణ

## పోలీస్‌స్టేషన్‌లో బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు
## దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**హైదరాబాద్ (మెహిదీపట్నం), సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** నిలోఫర్ ఆసుపత్రిలో ఆరు నెలల బాలుడు ఆపహరణకు గురైన సంఘటన నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అభిలాష్ తెలిపిన వివరాల ప్రకా రం...గండిపేట్ ప్రాంతానికి చెందిన ఫరీదా బేగం, సల్మాన్ ఖాన్‌లకు ఇద్దరు కుమారులు. అయితే నాలుగు సంవత్సవాల వయస్సు గల మొదటి కొడుకు అనా రోగ్యం కారణంగా గురువారం ఉదయం నాం పల్లిలోని నీలోఫర్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం తల్లి భోజనం కోసం పక్క వార్డులోకి వెల్లే సమ యంలో తన ఆరు నెలల చిన్న కొడుకు అయిన ఫైజల్ ఖాన్‌ను అక్కడే వదిలివెల్లింది. కాగా గుర్తు తెలియని ఓ మహిళ అక్కడికి వచ్చి బాబుకు ఫోన్ చూపిస్తూ సొంత బంధువులా ఆడిపించడంతో అక్కడ ఉన్న వారం దరూ బంధువే అనుకున్నారు. వార్డులోకి తిరిగి వచ్చిన తల్లికి బాలుడు కనిపించలేదు. ఎంత వెతికినా జాడ తెలియక పోవ డంతో వార్డులోని వారిని అడగగా ఎవరో మహిళ ఎత్తుకొని వెల్లిందని తెలిపారు. దీంతో ఆంధోళనకు గురైన తల్లి దండ్రులు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా ఐదు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు.

### సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యంతోనే అపహరణ

ఆసుపత్రి అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే బాలుడు అపహరణకు గురైనాడని బాలుడి బంధువులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలోని వార్డులో కనీసం సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చిన్న పిల్లలు తప్పిపోవడం, పోలీసులు విశ్వప్రయత్నాలు చేసి పట్టుకోవడం జరుగుతుంది కానీ ఆసుపత్రి సిబ్బందిలో మాత్రం మార్పు రావడం లేదని ఆరోపిస్తున్నారు. పాస్‌లు ఉంటేనే ఆసుపత్రి లోపలికి పంపించే సెక్యూరిటీ సిబ్బంది పాస్‌లేకుండా గుర్తు తెలియని మహిళ లోపలికి ఎలా వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ఎదో ఒక సంఘటన జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప పటిష్టమైన చర్యలు చేపట్టడం లేదని రోగుల సహాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నిర్లక్ష్యం తగదు: డాక్టర్ టి. ఉషారాణి

పిల్లల విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని నిలోఫర్ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి తల్లిదండ్రులకు సూచించారు. ఎంతోమంది తల్లి దండ్రులు వారి, వారి పిల్లలతో ఆపుపత్రి వస్తుం టారని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండా లన్నారు. ఆసుపత్రిలో బాలుడు తప్పిపోవడంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని వివరించారు. ఆసుపత్రిలో అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఉన్నాయని, బాలుడిని అపహరించుకుపోయిన మహిళను సీసీ కెమెరాల ఆదారంగా పోలీసులు గుర్తుపడతారన్నారు. బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దన్నారు.




## దక్షిణాదిలోనే వైభవ్ జ్యుయెల్లర్స్ ప్రముఖ ఆభరణాల బ్రాండ్

**విశాఖపట్నం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి :** వైభవ్ జ్యుయెలర్స్ దక్షిణ భారత దేశంలోని ప్రముఖ ప్రాంతీయ అభరణాల బ్రాండ్. ఇదీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో మైక్రో మార్కెట్‌లలో ఉంది. వైభవ్ జ్యువెలర్స్ ఎనిమిది పట్టణాలు, రెండు నగరాల్లో 13 షోరూమ్‌లలో కలిగిఉంది. ఎఫ్‌వై 2023లో ఈ రెండు రాష్ట్రాలో వ్యవస్థీకృత మార్కెట్‌లో పది శాతం కలిగి ఉంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం ప్రైస్ బ్రాండ్ ఈక్విట్ షేరుకు 204 నుంచి 215 వరకు నిర్ణయించారు. కంపెనీ ప్రారంభ పబ్లిక్ కోసం ప్రైస్ బ్యాండ్ ఈక్విట్ షేరుకు 204 సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబర్ 22, శుక్రవారం నుంచి తెరబడుతుంది. సెప్టెంబర్ 26,2023 మంగళవారం ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం 69ఈ క్విటీ షేర్లు, ఆ తర్వాత 69 ఈక్విట్ షేర్ల గుణిజాలలో వేలం వేయవచ్చు. ఫ్లోర్ ధర ఈక్విట్ షేర్ ముఖ విలువ కంటే 204 రెట్ల, క్యాప్ ధర ఈక్విటీ షేర్ ముఖవిలువ కంటే 21.5 రెట్లు. ఈక్విటీ షేర్‌కు పది రూపాయలు ముఖ విలువ కలిగిన పబ్లిక్‌లో 210 కోట్ల వరకు విలువైన ఈ క్విటీ షేర్‌లను తాజాగా జారీ చేయడం, 2.8 మిలియన్ల ఈ కి ్వటీ షేర్‌ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. 2007లో విశాఖలో తమ ఫ్లాగ్‌షిప్ షోరూమ్‌ను 29,946 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రారంభించింది. వీరి రిటైల్ షోరూమ్‌లలో 77శాతంటైర్ 2 టైర్ 3 నగరాల్లో ఉన్నాయి. ప్రతీ షోరూమ్‌లలో విభిన్నమైన డిజైన్ లలో బంగారు అభరణాలు, వజ్రాభరణాల, రత్నాలు, ప్లాటినం అండ్ వెండి అభరణాలు, వస్తువులు విస్తృత శ్రేణిలో కలిగి ఉంది. విరి సబ్ బ్రాండ్ విశేష బంగారం, వజ్రాభరణాల ప్రీమియం సెగ్మెంట్‌కు సేవలు అందిస్తోంది. జూన్ 30, 2023 తో ముగిసిన మూడు నెలలు కాలానికి, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 508.90 కోట్లు నికర లాభం 19.24కోట్లు, ఎఫ్‌వై 2023 లో కార్యకలాపాల ద్వారా దాని ఆదాయం 2027.34 కోట్లు, ప్రధానంగా బంగారు అభరణాల విక్రయం ద్వారా 2023 ఆర్థిక సంవత్సరానికి సంస్థ ప్రతి రిటైల్ షోరూమ్ ఆదాయం 150-160 కోట్లు, ప్రతి రిటైల్ షోరూమ్ ఈబిఐటిడిఎ 11.3 కోట్లు ఉన్నాయి. ఎఫ్‌వై 21-23 మధ్య ఆదాయం పిఎటి 18.92 శాతం, 85.81 శాతం సిఎజిఆర్‌కు పెరిగింది. ఈ కామర్స్ అమ్మకాలు ఎఫ్‌వై 2019లో 4.16 కోట్ల నుంచి ఎఫ్‌వై 2023 36.40 కోట్లకు పెరిగాయి. బజాజ్ క్యాపిటల్ లిమిటెడ్, ఎలారా క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్‌లో లీడ్ మేనేజర్‌లుగా, రిజిస్ట్రార్ బిగ్ షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీషేర్లను బిఎస్ఇ ఎన్‌ఎస్ఇలో లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు.


ఒయులో ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## కాంట్రాక్ట్ అధ్యాపకులను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలంటూ భారీ ర్యాలీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యబద్ధంగా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న ఉద్యమాన్ని వైస్‌చాన్సలర్ అడ్డు కోవడం సరికాదని ప్రొ.కాసి ఆరోపించారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్, బడ్జెట్ కోర్సులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులరైజ్ చేయూలని ఓ.యూలోని కాంట్రాక్ట్ టీచర్లు పెన్‌డౌన్, చాక్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రొ.కాశి మద్దతు తెలిపి మాట్లా డుతూ కాంట్రాక్ట్ అనే పదం లేకుండా చేస్తానని హామినిచ్చిన సిఎం కెసిఆర్ వారి మాటలు నిలబెట్టుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ అధ్యా పకులకు అన్ని విధాలుగా అర్హతలు ఉన్నాయని వారి న్యాయమనైన డిమాండ్‌ను ప్రభు త్వం గుర్తించాలన్నారు. ఏ సమస్య అయినా ఉద్యమాల ద్వారనే పరిష్కారం అవుందని అలాంటిది వైస్‌చాన్సలర్ వీరికి ఉద్యమం చేయకుండా చూడటం సరైంది కాదన్నారు. వారికి టెంట్ వేసుకునేందు, మైకులు పెట్టుకునేందుకు అనుమతి నివ్వా లన్నారు. అనంతరం కాంట్రాక్ట్ టీచర్స్ జెఎసి అధ్యక్షుడు డా. ధర్మతేజ, జెఎసి చైర్మన్ డా. వేల్పుల కుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తమను రెగ్యులరైజ్ చేస్తామని హామి నిచ్చారని ఆయన హామిని నిలబెట్టుకోవాలని కోరారు. తమ సమ్మెవల్ల విద్యాభోదన కుంటు పడింద న్నారు. ఎన్ని రోజులు సమ్మె కొనసాగితే విద్యార్థులకు ఇబ్బందులు ఎదు ర్కొన వలసి వస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్‌ను రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. రెగ్యూలరైజ్ చేయ కుంటే టీచింగ్, నాన్‌టీచింగ్, విద్యార్థులతో కలిసి వర్సిటీల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఒయు చైర్మన్ డా.ఉపేందర్, కో.చైర్మన్ విజందర్ రెడ్డి, రేష్మారెడ్డి, సీమర్ల విజయేందర్ రెడ్డి, రామేశ్వర్ రావు, ఓ.కృష్ణయ్య, స్రవంతి రెడ్డి, సత్యం, వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేష్, రమేష్, కిరణ్, నరేందర్ రెడ్డి, ప్రమ్‌కుమార్, అశోక్, మాధవి, రాజు, మల్లారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



రైల్వేకు చెందిన ప్రొబేషనర్లు శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలుసుకున్న దృశ్యం

## కవిత పిటిషన్‌పై విచారణ 26కు వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) తాఖీదులపై బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. కవితకు గురువారం నాడు ఇడి అధికారులు నోటీసులు జారీచేసి శుక్రవారం నాడు విచారణకు హాజరు కావాలని కోరడం తెలిసిందే. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన కవిత మహిళల విచారణ సందర్భంగా దర్యాప్తు సంస్థలు వ్యవహరించాల్సిన తీరుపై సుప్రీం కోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. ఇదే విషయమై తాను గతంలో దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణలో వుండగానే మరోసారి ఇడి తనకు ఎలా తాఖీదులు ఇస్తుందని ఆమె తన పిటిషన్‌లో ప్రశ్నించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం ఇడి వాదనలు కూడా విన్నది.

అయితే ఇడి తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు లిక్కర్ స్కాం కేసులో తాజాగా కొందరు అప్రూవర్లుగా మారిన నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన వివరాల ఆధారంగా కవితను విచారించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. కవిత కచ్చితంగా విచారణకు హాజరు కావాల్సిందేనని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. కావాలంటే ఆమెకు మరో పది రోజుల గడువు ఇస్తామని తెలిపారు. అయితే కవిత తరపు న్యాయవాదులు దీనిపై అభ్యంతరం తెలిపారు. అభిషేక్ బెనర్జీ, నళినీ చిదంబరం కేసులతో పాటు గతంలో కవిత కూడా కొన్ని అంశాలను లేవనెత్తుతూ పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై విచారణ ఇంకా పెండింగ్‌లో వున్న సమయంలోనే ఇడి మరోదఫా విచారణకు రావాలని కోరడం సరైంది కాదని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం కోర్టు కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది. ఇదే కేసుకు సంబంధించి కోల్‌కతా హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇస్తుందో వేచి చూద్దామని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అభిప్రాయపడ్డారు.

దీని తరువాత తదుపరి ఉత్తర్వులు ఇ స్తామని ఆయన తెలిపారు. కాగా గత జూలై నెల 28వ తేదీన కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇడికి నోటీసులు జారీ చేయడం తెలిసిందే. పశ్చిమ బెం గాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అల్లుడు అభిషేక్ బెనర్జీ, నళిని చిదంబరం వర్సెస్ ఈడీ పిటిషన్‌తో తాజాగా కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జత చేయడం గమనార్హం.

## నేడు రానున్న అమిత్ షా

≫ రాత్రి 8 గంటలకు సిఆర్పీఎఫ్ సెక్టార్ మెస్‌కు చేరుకుంటారు. ఆ రోజు రాత్రి అక్కడే అమిత్‌షా బస చేస్తారు. అదే రోజు రాత్రి బిజెపి నేతలతో సమావేశం అవుతారని తెలుస్తోంది. 17వ తేదీ ఉదయం 8.35 నిమిషాలకు పరేడ్ గ్రౌండ్స్‌కు అమిత్‌షా చేరుకుంటారు. 9 గంటల నుంచి 11 గంటల వరకు జరిగే తెలంగాణ విమోచన ఉత్సవాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షిస్తారు. ఈ వేడుకల అనంతరం 11.15 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ నుంచి బయలుదేరి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 11.50 నిమిషాలకు రెండు రోజుల తెలంగాణ పర్యటన ముగించుకుని అమిత్‌షా ఢిల్లీకి పయనమవుతారు.

# బిల్లు ప్రవేశపెట్టాలి

≫ స్వాములైన సబ్బండ వృతి కులాలైన బిసిలకు చట్ట సభల్లో సముచిత ప్రాధాన్యత దిశగా బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ఉత్పత్తిలో భాగస్వాములౌతూ,సభ్య సమాజానికి సేవలందిస్తూ,దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంటున్న బిసి (ఒబిసి) కులాలను సామాజిక విద్య ఆర్థిక రంగాల్లో మరింత దేశవ్యాప్తంగా ముందుకు నడిపించాల్సిన బాధ్యత కేంద్రం ప్రభుత్వం మీద ఉన్నదని సమావేశం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బిసిల అభివృద్ధి సంక్షేమం దిశగా అమలు చేస్తున్న పథకాలు కార్యాచరణ సత్ఫలితాలినిస్తున్నాయని, అవి దేశానికే ఆదర్శంగా నిలిచాయని సమావేశం విశ్లేషించింది. ముఖ్యంగా... రాజకీయ అధికారంలో బిసిల భాగస్వామ్యం మరింత పెంచడం ద్వారానే వారి సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ పునరుద్ఘాటించింది. అందులో భాగంగా బిసి (ఒబిసి)లకు పార్లమెంట్,అసెంబ్లీ చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ దిశగా ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి చిత్తశుద్దిని నిరూపించు కోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది.

కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నిర్వహించిన మొదటి అసెంబ్లీ సెషన్‌లోనే(14 జూన్ 2014) బిసి రిజర్వేషన్ బిల్లుపై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందనే విషయాన్ని సమావేశం గుర్తుచేస్తూ మరోసారి చర్చించింది.

తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి పంపి తొమ్మిదేండ్లు గడుస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మౌనం వహిస్తూ బిసి రిజర్వేసన్లపై తాత్సారం వహించడం పట్ల బిఆర్‌ఎస్ పార్ల మెంటరీ పార్టీ సమావేశం అసంతృప్తిని వ్యక్తం చేసింది. పార్లమెంట్,అసెంబ్లీ చట్ట సభల్లో బిసిలకు సరైన ప్రాధాన్యత దక్కినప్పుడే వారి సమ్మితా భివృద్ధి సాధ్యమౌతుందని పునరుద్ఘాటించింది. ఈ మేరకు బిల్లును ప్రవేశపెట్టాలని పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇప్పటికైనా నిర్లక్ష్యం వహించకుండా బిసి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి వారికి చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఆమోదం పొందే దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సమావేశం మరోసారి డిమాండ్ చేసింది. సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయం మేరకు బిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండు చేస్తూ బిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భారత ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు.

**మహిళా రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం**

సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురుషునితో సమానంగా రాణించినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అధినేత సిఎం కెసిఆర్ అధ్యక్షతన సమావేశమైన బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం పునరుద్ఘాటించింది. మహిళల్లో దాగివున్న శక్తిని వెలికితీసి వారికి సహకరిస్తూ వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేసినప్పుడు మాత్రమే ఏ సమాజమైనా కూడా ప్రగతి పథంలో పయనిస్తుందనే వాస్తవాన్ని స్పష్టం చేసింది. ఈ దిశగా అభివృద్ధి చెందుతున్న దేశాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న సోదాహరణలతో సహా విశ్లేషించింది.

తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సమావేశం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో... మహిళల భాగస్వామ్యాన్ని రాజకీయ అధికారంలో కూడా మరింతగా పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. అందులో భాగంగా ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటరీ ప్రత్యేక సమావేశాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా బిల్లును ప్రవేశపెట్టాలని బిఆర్‌ఎస్ పార్లమెంటరీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానిస్తూ కేంద్రాన్ని డిమాండ్ చేసింది.

కాగా... చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ కోసం బిల్లును ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే(14 జూన్ 2014) ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన విషయాన్ని కేంద్రం ఇంతవరకు పట్టించుకోకపోవడంపై సంయుక్త సమావేశం అసంతృప్తిని వ్యక్తం చేసింది. మహిళాభ్యున్నతి పట్ల చిత్తశుద్దిని ప్రదర్శిస్తూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ పార్టీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాల మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు,సిఎం కెసిఆర్ భారత ప్రధాని నరేంద్రమోడీకి మహిళా రిజర్వేషన్లపై లేఖ రాశారు.





శుక్రవారం న్యూఢిల్లీలో స్వచ్ఛతా సేవ కార్యక్రమం సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి

## నేడు 'పాలమూరు'కు సిఎం కెసిఆర్

### పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం

### మొదటి లిఫ్ట్ నార్లాపూర్ ఇన్‌టేక్ వెల్ వద్ద స్విచ్ ఆన్ చేయనున్న ముఖ్యమంత్రి

### నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ క్రాస్ రోడ్డు వద్ద భారీ బహిరంగ సభ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హాజరుకానున్నారు. ఉమ్మడి పాలమూరు -రంగారెడ్డి జిల్లాలోని 12.30లక్షల ఎకరాలకు సాగునీరు, 1226 గ్రామాలకు తాగునీరు అందించేందుకు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రూపొందించిన సంగతి తెలిసిందే. 2015 జూన్11న మహబూబ్‌నగర్‌జిల్లా భూత్పూర్ మండలం కర్వెనలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్లాపూర్ వద్ద మొదటి పంప్ ఈనెల 3న డ్రైరన్ విజయవంతం అయిన సంగతి విదితమే. దీంతో ప్రాజెక్టులోని తొమ్మిది మోటార్లలో మొదటి మోటార్ డ్రైరన్ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. సిఎం కెసిఆర్ చేతుల మీదుగా శనివారం నార్లాపూర్ ఇన్‌టేక్ వెల్ వద్ద స్విచ్‌ఆన్ చేసి మహా బాహుబలి మోటార్లను ప్రారంభించనున్నారు.

**సిఎం షెడ్యూల్ ..**

- శనివారం ఉదయం 11గంటలకు రోడ్డు మార్గాన ప్రగతిభవన్ నుంచి బయలు దేరుతారు.
- మధ్యాహ్నం 1గంటకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తేజా ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్న భోజనం
- అక్కడి నుంచి 2గంటలకు బయలుదేరి 3గంటల వరకు నార్లాపూర్ పంప్‌హౌస్, కంట్రోల్ రూమ్‌కు చేరుకుంటారు. పైలాన్ ఆవిష్కరణ, మొదటి పంప్ స్విచ్ ఆన్ చేస్తారు. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజ నిర్వహిస్తారు.
- 3.30గంలకు నార్లాపూర్ పంప్ హౌస్ డెలివరీ సిస్టం వద్దకు చేరుకుంటారు.
- 4.10గంటలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరకుంటారు.
- 4.20గంటలకు కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయం నుంచి బయలు దేరుతారు.
- 4.30గంటలకు కొల్లాపూర్ -సింగోటం క్రాస్ రోడ్డు వద్ద బహిరంగ సభకు హాజరవుతారు.
- 5.30గంటలకు కొల్లాపూర్ సభ నుంచి రోడ్డు మార్గాన ప్రగతి భవన్‌కు బయలుదేరుతారు.
- రాత్రి 8గంటలకు ప్రగతి భవన్ చేరుకుంటారు.

**సభ ఏర్పాట్లు పరిశీలన..**

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ - సింగోటం క్రాస్ వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చారు. మంత్రుల వెంట నాగకర్నూల్ కలెక్టంర్ ఉదయ్‌కుమార్, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే విప్ గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఉన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ బందోబస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:15/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 257583
2nd Prize Rs.7000/- 88310
3rd Prize Rs.3500/-
19156 26415 38677 39753 45236
48902 52833 56192 75570 99257
4th Prize Rs.200/-
0945 1524 2351 2738 3528 4292 6476
6570 8589 8654
5th Prize Rs.100/-
3180 3396 4097 4533 4974 5802 6512
7075 7771 8795
6th Prize Rs.50/-
0041 1616 2790 4267 5644 7228 8652
0134 1663 2792 4313 5683 7235 8689
0156 1677 2838 4373 5722 7237 8794
0286 1741 2840 4388 5892 7379 8989
0297 1834 2928 4652 6325 7494 9190
0366 1869 3141 4727 6399 7558 9272
0367 1949 3292 4848 6718 7576 9325
0702 2111 3404 4863 6784 7753 9366
0787 2171 3413 4878 6892 7878 9495
1339 2270 3514 4912 6958 8157 9505
1401 2282 3613 5018 7022 8161
1429 2391 3688 5199 7067 8222
1566 2467 3864 5302 7089 8275
1571 2490 4094 5310 7140 8376
1614 2758 4173 5500 7214 8591

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 896851
2nd Prize Rs.7000/- 58151
3rd Prize Rs.3500/-
15084 17782 39309 45190 45347
57068 60973 67076 75621 95911
4th Prize Rs.200/-
0357 0650 0966 3319 4973 6949 6967
7200 9150 9813
5th Prize Rs.100/-
0300 0437 4492 4914 4938 5292 6186
7098 7301 8624
6th Prize Rs.50/-
0000 1480 2862 5145 6605 8086 9384
0197 1541 2947 5182 6699 8223 9421
0204 1794 3136 5183 6755 8231 9461
0380 1804 3635 5198 6757 8274 9498
0403 1909 3656 5314 6878 8378 9525
0549 2063 3747 5378 7024 8442 9671
0741 2117 3773 5474 7126 8490 9782
0880 2276 4034 5484 7286 8584 9821
0999 2285 4115 5653 7398 8725 9854
1034 2286 4466 5709 7426 8770 9890
1063 2322 4690 5789 7564 8801
1164 2534 4800 5940 7722 8877
1237 2580 4903 5982 7896 8898
1238 2589 4996 6104 7967 9253
1432 2621 5064 6135 7991 9284

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:15/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 631214
2nd Prize Rs.7000/- 48104
3rd Prize Rs.3500/-
01187 06117 35365 48408 59955
64852 73505 75581 85420 97739
4th Prize Rs.200/-
2212 3865 3977 4701 6036 6474 6649
8675 8903 9081
5th Prize Rs.100/-
0141 0880 2658 4013 4637 5309 6563
7740 8700 8714
6th Prize Rs.50/-
0006 1649 2788 4045 5292 7639 9132
0007 1654 2892 4094 5380 7641 9134
0086 1764 2915 4304 5586 7675 9492
0094 1859 2947 4327 5636 7852 9542
0125 1965 2956 4396 5767 7983 9575
0216 2079 3295 4402 5928 8008 9731
0725 2154 3310 4454 6060 8118 9799
0727 2341 3314 4552 6335 8248 9863
0763 2397 3344 4567 6503 8277 9891
0826 2453 3389 4608 6864 8535 9976
0864 2589 3396 4767 7255 8588
0866 2590 3409 4863 7268 8615
0998 2620 3753 4904 7343 8647
1522 2715 3854 4939 7363 8728
1547 2743 4034 4976 7552 8902

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 918709
2nd Prize Rs.7000/- 48974
3rd Prize Rs.3500/-
05532 25938 37202 45015 46501
47083 62678 78300 90645 99643
4th Prize Rs.200/-
0541 0552 3776 3824 4369 6055 7214
7345 8947 9370
5th Prize Rs.100/-
1269 3667 4298 4422 6425 6919 8080
9456 9661 9850
6th Prize Rs.50/-
0150 1891 3656 4771 5743 6861 8665
0254 1893 3735 4775 5745 6965 8995
0264 1935 3769 4909 5784 7115 9093
0268 1989 3992 4990 5843 7170 9465
0423 2062 4012 5031 6070 7207 9485
0738 2128 4110 5046 6173 7304 9508
0797 2227 4260 5090 6511 7325 9595
0873 2344 4262 5112 6540 7467 9747
1080 2767 4278 5195 6546 7501 9832
1081 2831 4377 5238 6572 7676 9836
1202 2869 4702 5428 6604 7692
1280 3141 4705 5579 6642 7747
1294 3427 4719 5583 6720 7800
1555 3468 4766 5727 6785 8257
1598 3611 4768 5738 6823 8336

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:15/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 343100
2nd Prize Rs.7000/- 43394
3rd Prize Rs.3500/-
04042 04243 08667 19537 25736
38873 39572 40330 47697 58947
4th Prize Rs.200/-
0909 1406 2320 3482 4778 6230 6544
7422 8853 9416
5th Prize Rs.100/-
0083 0341 1628 1723 1970 3513 5138
6859 7145 8537
6th Prize Rs.50/-
0124 1634 3378 4764 6288 7405 8871
0352 1800 3529 4879 6401 7445 9031
0450 1936 3587 4969 6546 7543 9213
0593 2264 3752 4985 6588 7745 9216
0632 2546 3769 4989 6597 7825 9292
0713 2585 4023 5025 6703 8018 9311
0718 2671 4074 5192 6736 8143 9326
0792 2677 4102 5195 6760 8147 9353
1109 2683 4130 5326 6827 8181 9524
1181 2716 4143 5476 6945 8285 9802
1231 2767 4181 5755 7042 8476
1353 3158 4364 5912 7097 8535
1443 3172 4428 5950 7167 8656
1468 3202 4513 6164 7209 8677
1494 3301 4757 6247 7329 8766

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 173985
2nd Prize Rs.7000/- 77413
3rd Prize Rs.3500/-
04301 04360 19848 30864 40853
46957 49204 59866 87084 96910
4th Prize Rs.200/-
1080 1405 1603 2489 4091 4103 4215
4875 6397 8512
5th Prize Rs.100/-
0442 0527 1144 2158 4515 5796 5891
6564 9548 9614
6th Prize Rs.50/-
0310 2244 3359 4413 5376 6968 8384
0327 2309 3422 4524 5488 6976 8740
0400 2368 3503 4581 5501 7157 9033
0450 2464 3576 4599 5736 7202 9202
0536 2594 3607 4614 5745 7292 9233
0994 2622 3724 4660 5882 7465 9366
1049 2674 3804 4711 5992 7560 9392
1087 2680 3822 4712 6164 7639 9396
1191 2716 3892 4719 6287 7676 9770
1261 2984 4012 4724 6295 7811 9799
1410 3024 4072 4793 6322 7985
1718 3053 4159 4814 6363 8182
1869 3268 4180 4938 6546 8221
1991 3331 4210 5152 6647 8336
2030 3349 4313 5318 6730 8340

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:15/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 164191
2nd Prize Rs.7000/- 80107
3rd Prize Rs.3500/-
10066 31391 40195 55027 66941
77741 83356 89659 90834 95194
4th Prize Rs.200/-
1374 2296 2777 3633 6404 6465 7941
8746 9507 9663
5th Prize Rs.100/-
0290 1552 2023 3097 3188 4806 5100
6889 7733 9070
6th Prize Rs.50/-
0252 1921 3568 4809 6022 7701 8678
0280 1957 3763 4872 6038 7705 8688
0505 2146 3767 4900 6292 7714 8984
0514 2624 3918 5024 6347 7726 9104
0697 2835 4041 5115 6565 7827 9175
0718 2866 4065 5126 6728 7834 9625
0777 2996 4112 5226 6749 7862 9645
0783 3164 4252 5248 6841 7975 9726
0847 3196 4418 5381 6923 8065 9875
0889 3211 4442 5433 6973 8135 9941
0975 3250 4454 5569 6981 8252
0997 3318 4484 5583 7024 8485
1318 3339 4532 5613 7430 8497
1583 3363 4719 5814 7487 8552
1899 3510 4744 6011 7498 8619

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 449523
2nd Prize Rs.7000/- 82280
3rd Prize Rs.3500/-
16839 32479 56360 57026 60060
62633 68093 85616 95568 97931
4th Prize Rs.200/-
1858 2983 3229 3778 3837 4739 6613
7840 8622 9886
5th Prize Rs.100/-
0588 1560 2151 3074 3589 3622 7846
9030 9294 9386
6th Prize Rs.50/-
0046 1611 2720 4329 5906 7307 8828
0109 1658 2827 4454 5944 7313 8912
0110 1676 2925 4479 6120 7490 9097
0136 1725 2937 4624 6157 7491 9197
0173 1800 3041 4717 6206 7527 9417
0477 1818 3299 4814 6228 7542 9490
0547 1899 3347 4821 6454 7626 9589
0603 1910 3416 4922 6610 7857 9696
0624 2125 3481 5039 6912 7878 9740
0676 2220 3625 5204 6931 7916 9982
0743 2379 3708 5374 6956 8057
0744 2404 3722 5379 7079 8390
0870 2531 3766 5442 7124 8631
1014 2599 3858 5682 7207 8728
1333 2709 3898 5884 7258 8753

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:15/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 842640
2nd Prize Rs.7000/- 35931
3rd Prize Rs.3500/-
06784 24835 28542 32066 32205
38845 52414 56945 57000 94633
4th Prize Rs.200/-
1412 2224 3237 3990 5754 6219 7841
7920 8550 9578
5th Prize Rs.100/-
0549 0800 3648 3844 4624 4818 5892
5894 7665 8579
6th Prize Rs.50/-
0002 1278 2949 4776 5865 7413 9201
0005 1378 2951 4794 6142 7670 9484
0135 1394 2953 4966 6198 7673 9533
0147 1532 3124 4988 6231 7828 9637
0158 1667 3179 5023 6272 7850 9680
0258 1866 3293 5047 6347 7976 9694
0266 2330 3337 5052 6398 8095 9715
0270 2353 3470 5167 6463 8223 9768
0319 2449 3808 5211 6653 8287 9847
0671 2550 3855 5275 6677 8456 9850
0791 2740 3922 5357 6862 8594
0870 2848 3967 5428 7048 8784
1072 2856 4408 5578 7277 8937
1210 2893 4416 5725 7321 9018
1246 2909 4496 5740 7323 9082

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 252426
2nd Prize Rs.7000/- 57142
3rd Prize Rs.3500/-
04457 13477 15894 36695 38935
44744 58335 62643 69134 98947
4th Prize Rs.200/-
0015 4819 5786 6421 6699 7023 9355
9516 9629 9922
5th Prize Rs.100/-
0712 1544 2427 2726 5205 5721 6116
6616 6687 8424
6th Prize Rs.50/-
0074 1283 2819 4451 5541 7133 9550
0132 1325 2881 4455 5545 7311 9644
0390 1357 2888 4502 5557 7377 9656
0396 1418 2911 4552 5706 7587 9664
0650 1684 3020 4668 5780 7822 9741
0683 1813 3146 4805 5870 8187 9775
0813 1882 3187 4818 6071 8265 9814
0871 1976 3302 4864 6089 8537 9912
0872 2283 3444 4874 6224 8623 9944
0992 2540 3887 5049 6436 8968 9948
1014 2603 4091 5075 6540 8971
1015 2644 4140 5296 6647 9215
1060 2756 4164 5350 6798 9267
1107 2765 4247 5384 6832 9431
1137 2799 4440 5532 6971 9462

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:15/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 952995
2nd Prize Rs.7000/- 85737
3rd Prize Rs.3500/-
17919 28705 39303 41678 52377
63209 74150 74962 85415 96121
4th Prize Rs.200/-
0387 0956 1240 2145 5675 6779 7294
8684 8955 9044
5th Prize Rs.100/-
0250 2686 3116 5451 6836 7251 8127
9609 9869 9948
6th Prize Rs.50/-
0110 2266 4018 4995 6293 7764 8601
0213 2440 4146 4997 6336 7847 8612
0445 2555 4244 5010 6458 7878 8932
0670 2695 4388 5146 6467 7907 9100
0823 3052 4398 5208 6580 7913 9313
1096 3298 4435 5292 6618 7914 9331
1169 3352 4457 5380 7033 7975 9428
1676 3493 4472 5463 7075 8112 9874
1706 3507 4497 5536 7357 8209 9911
1779 3743 4513 5564 7368 8246 9920
1855 3813 4614 5689 7452 8269
1911 3814 4670 5766 7500 8300
1918 3906 4750 5831 7554 8401
2029 3983 4830 6123 7660 8417
2078 4008 4863 6137 7682 8500

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 816240
2nd Prize Rs.7000/- 51443
3rd Prize Rs.3500/-
16658 27728 38738 49353 51786
62327 62850 73453 84515 95405
4th Prize Rs.200/-
0065 0523 0652 1426 3864 4725 7681
8147 9144 9385
5th Prize Rs.100/-
0431 0813 1656 1768 1886 2434 4221
7558 7847 8417
6th Prize Rs.50/-
0018 1403 2987 4750 6647 7837 9233
0182 1688 3056 4815 6682 7838 9337
0231 1792 3074 4990 6732 7918 9377
0375 1898 3100 5165 6763 8063 9502
0563 2004 3265 5267 6889 8186 9587
0642 2123 3268 5302 6894 8232 9774
0738 2388 3395 5326 7020 8357 9864
0884 2400 3460 5868 7054 8416 9882
0934 2431 3862 5967 7064 8593 9963
0973 2437 3958 5980 7096 8614 9984
1032 2495 4018 6098 7106 8856
1149 2610 4053 6110 7200 8925
1327 2785 4243 6129 7647 8942
1356 2927 4372 6225 7707 8943
1391 2939 4491 6484 7740 9055

### ప్రాణం తీసిన 'టైమ్'

### 'టెట్' రాసేందుకు వచ్చి పరీక్ష కేంద్రంలోనే

## కుప్పకూలిన గర్భిణి



**పటాన్‌చెరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా పటాన్‌చెరు మండల పరిధిలో విషాదం చోటుచేసుకుంది. టెట్ పరీక్ష రాసి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేయాలన్న లక్ష్యం నెరవేరక ముందే ఆమె అనూహ్యరీతిలో మృత్యువాత పడింది. 8 నెలల గర్భిణీ పరీక్షా కేంద్రంలోనే తుదిశ్వాస విడవడం స్థానికంగా విషాదాన్ని నింపింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నివాసం ఉంటున్న మేడ్చల్ జిల్లా యాప్రాల్‌కు చెందిన రాధికకు టెట్ పరీక్ష కేంద్రంగా పటాన్‌చెరులోని ఇస్నాపూర్ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను కేంద్రంగా కేటాయించారు. భర్త అరుణ్‌తో కలిసి ఆమె ఉదయాన్నే పరీక్షరాసేందుకు బయలుదేరింది. అయితే మార్గంలో ఆలస్యం కావడంతో సరిగ్గా పరీక్ష సమయానికి కేంద్రం వద్దకు చేరుకుంది. నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించరన్న భయంతో ఆమె పరుగులు తీసింది. 8 నెలల గర్భిణీగా ఉన్న ఆమె పరుగు పెట్టడంతో ఒక్కసారిగా రక్తప్రసరణ పెరిగిపోయి కళ్లు తిరిగి పరీక్షా కేంద్రంలోనే కుప్ప కూలింది. వెంటనే అక్కడి ఉపాధ్యాయులు, సిబ్బంది గుర్తించి ఆమెను బయటకు తీసుకువచ్చారు. అక్కడే వేచి ఉన్న భర్త అరుణ్ ఆమెను హుటాహుటిన పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయిందని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన పరీక్షా కేంద్రంలో విషాదాన్ని నింపింది. కాగా రాధిక, అరుణ్ దంపతులకు ఇప్పటికే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాధిక మృతదేహం వద్ద ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆరుణ్ రోదించడం స్థానికుల కంట నీరు తెప్పించింది.

## స్కూలు విద్యార్థులకు అల్పాహారం

≫ మిక ఉన్నత పాఠశాలల్లో (1నుంచి 10వ తరగతులవరకు) చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం (చీఫ్ మినిస్టర్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్) అందించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. తద్వారా విద్యార్థులకు చక్కని బోధనతో పాటు మంచి పోషకాహారం అందించే దిశగా ప్రభుత్వం పథకాన్ని అమలు చేయనున్నది. తద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచే దిశగా చర్యలు చేపట్టింది. ఉదయాన్నే వ్యవసాయం పనులు కూలీ పనులు చేసుకోవడానికి వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు పడే ఇబ్బందులను అర్థం చేసుకున్న సిఎం కెసిఆర్ మానవీయ ఆలోచనకు అద్దంపట్టే దిశగా ఈ అల్పాహారం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం దసరా నుంచి అమలు చేయనున్నది. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. కాగా, తమిళనాడు రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న విద్యార్థులకు అల్పాహారం పథకాన్ని అధ్యయనం చేసిన అధికారుల బృందం ప్రభుత్వానికి నివేదిక అందించింది. తమిళనాడులో కేవలం ప్రాథమిక పాఠశాలల వరకే అమలు చేస్తున్నారనే విషయాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకువచ్చింది. కాగా, సిఎం కెసిఆర్ ఖర్చుకు వెనకాడకుండా ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కూడా బ్రేక్ ఫాస్ట్‌ను అందచేయాలని నిర్ణయించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఏటా దాదాపు రూ.400కోట్ల అదనపుభారం పడనున్నది.

## రేపు తుమ్మల కాంగ్రెస్‌లో చేరిక

### డికె శివకుమార్‌తో షర్మిల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబర్15:** హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశం, విజయభేరి వేదికగా కాంగ్రెస్‌పార్టీలో బిజెపి,బిఆర్‌ఎస్ నుంచి అనేకమంది అగ్రనేతలు అవకాశంఉంది. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం వారితో చర్చలు జరుపుతోన్నది. ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం వుంది. ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం మధ్యాహ్నం జరిగే సిడబ్ల్యుసి సమావేశం సమయంలో తుమ్మలకు సోనియాగాంధీ కాంగ్రెస్ కండువా కప్పి ఆయన చేరికకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. ముహూర్తం మేరకు తుక్కుగూడలో 17నసాయంత్రం విజయభేరి సభలో తుమ్మల నాగేశ్వరావు అధికారికంగా చేరనున్నారు. కాగా, ఆయను పార్టీలోకి ఆహ్వానించేందుకు శుక్రవారం ఆయన నివాసానికి ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పినేత భట్టి, ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి, రోహిన్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మంతనాలు సాగించారు. బిఆర్‌ఎస్‌పై ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు తీవ్ర అసంతృప్తినివ్యక్తంచేశారు. కాగా, జిట్టా బాలకృష్ణారెడ్డి, యేన్నం శ్రీనివాసరెడ్డి కూడా సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. నిజామాబాద్, కరీంనగర్,వరంగల్ జిల్లాలనుంచి ఇతర పార్టీల సీనియర్లు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమయ్యారు. వైఎస్‌ఆర్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు షర్మిల శుక్రవారం హైదరాబాద్‌కు చేరిన కర్ణాటక కాంగ్రెస్ సీనియర్ నేత, డికె శివకుమార్‌ను కలిశారు.

### వారం - వర్జ్యం

**16-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
పాడ్యమి ఉ.9.17; ఉత్తర ఉ.7.35
వర్జ్యం: సా.4.51-6.36
దుర్ముహూర్తం: ఉ.5.56-6.45
శుభ సమయం: ఉ.7.45-8.05
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం:** మీ వైఖరిలో మార్పులు ఏర్పడతాయి. వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది.

**వృషభం:** కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలు సానుకూలం. దైవ చింతన కలిగి వుంటారు.

**మిథునం:** ధనాన్ని ఇచ్చి పుచ్చుకునే విషయాల్లో జాగ్రత్త. అనుకూలమైన ఉత్తర్వులు చేతికందుతాయి.

**కర్కాటకం:** పుస్తక పఠనం సాగిస్తారు. నిందారోపణలకు గురి చేస్తున్న వారిని గుర్తిస్తారు. స్వల్ప ధన లాభ సూచన.

**సింహం:** బహుమతులు అందుకుంటారు. ఉపయుక్తమని భావించిన ప్రతి అంశం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**కన్య:** జీవిత భాగస్వామితో సమాలోచనలు సాగిస్తారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**తుల:** దీర్ఘాలోచనలు చేస్తారు. పెద్దల సలహాలు తప్పకుండా పాటిస్తారు. పొదుపు పైన దృష్టి సారిస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. ఓర్పు, నేర్పులతో వ్యవహరిస్తారు. క్రమశిక్షణ పాటిస్తారు.

**ధనుస్సు:** సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. లౌక్యంగా వ్యవహరిస్తారు. రుణాలు తీరుస్తారు.

**మకరం:** మంచి నైపుణ్యం కనబరుస్తారు. ఉచిత సలహాలకు దూరంగా ఉంటారు. ఆదాయ, వ్యయాలు సమానం.

**కుంభం:** ఆంతర్యం బయట పడకుండా గోప్యంగా వ్యవహరిస్తారు. వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** దైనందిన కార్యక్రమాలలో మార్పులు చేస్తారు. చిర పరిచయాలను బలపరచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# 9 గంటలు.. 200 కిలోమీటర్లు.. కేంద్రమంత్రి బైక్ రికార్డు జర్నీ

### స్వయంగా నడిపిన కిషన్‌రెడ్డి

### సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్ నుంచి పరకాల వరకు ఏకబిగిన బైక్ ర్యాలీ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం నింపేందుకు దేశ చరిత్రంలో ఏ రాజకీయ నాయకుడు చేయలేని సాహసాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేశారు. స్వయంగా 200 కిలోమీటర్లపాటు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. తొమ్మిది గంటల పాటు జరిగిన ఈ ర్యాలీ సందర్భంగా కేంద్ర మంత్రికి అడుగడుగునా జనం నీరాజనం పలికారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్ నుంచి కేంద్ర మంత్రి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల, కిషన్‌రెడ్డి శుక్రవారం ర్యాలీ ప్రారంభమైంది. మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జావడేకర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సికింద్రాబాద్‌ల ప్రారంభమైన ఈ ర్యాలీకి బిజెపి కార్యకర్తలతో పాటు యువత, స్వచ్ఛందంగా వాహనాలతో ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. అడుగడుగునా మహిళలు, కార్యకర్తలు కిషన్‌రెడ్డికి గుమ్మడికాయలు కొట్టి దిష్టి తీశారు. హారతి పట్టి వీర తిలకం దిద్దారు. త్రివర్ణ పతాకాలు, బిజెపి జెండాలతో ఈ ర్యాలీ పొడుగునా రోడ్లన్ని రంగులమయంగా మారాయి. బైక్ యాత్ర హబ్సీగూడ, ఉప్పల్, ఘట్‌కేసర్, భువనగిరి, ఆలేరు మీదుగా జనగామలో మధ్యాహ్నం భోజనం కోసం ఆగారు. భువనగిరిలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, సీనియర్ నాయకుడు ఈశ్వర్ గుప్తాకు కిషన్‌రెడ్డి పాదాభివందనం చేశారు. వరంగల్, ములుగు క్రాస్ రోడ్ మీదుగా పరకాల లోని అమరధామం వరకు ఈ యాత్ర కొనసాగింది.

# తెలంగాణ వైద్య విద్యలో నవశకం

### ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం

### సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం ఇది

### వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రతి యేటా పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి చేరుకుని భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాన్ని సృష్టిస్తున్నదనీ, దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్య రంగం పురోగమించడం తెలంగాణకు గర్వకారణమని ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. శుక్రవారం శుభ ముహూర్తాన సిఎం కెసిఆర్ చేతుల మీదుగా 9 మెడికల్ కాలేజీలు ప్రగతిభవన్ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభమయ్యాయి. సిఎం కెసిఆర్ ప్రసంగిస్తూ రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైనటువంటి ఘట్టం, సువర్ణక్షరాలతో లిఖించదగ్గటువంటి రోజు, ఆత్మ సంతృప్తి కలిగేటటువంటి గొప్ప సన్నివేశమని, ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ అనే లక్ష్యంలో భాగంగా నేటికి 26 మెడికల్ కాలేజీలు చేరుకున్నామని పేర్కొన్నారు. రాబోయే అకాడమిక్ సంవత్సరంలో మరో 8 వైద్య కాలేజీలను ప్రారంభించుకోబోతున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా మొత్తం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండేటట్లుగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించిందని, ఈ మేరకు ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏటా 10వేల మంది డాక్టర్లను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదుగుతున్నామని తెలిపారు. అటవీ బిడ్డలు నివసించే ప్రాంతాలు ఉన్న ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాలో కూడా మెడికల్ కాలేజీలు స్థాపించుకుంటున్నామని, ఇలా అనేక జిల్లాలత్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండానే స్వంత నిధులతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుతన్నామని, అంతర్జాతీయ వైద్య ప్రమాణాల్లో నెంబర్ వన్‌గా ఉన్నామన్నారు.

కరోనా లాంటి వైరస్‌లు భవిష్యత్తులో వస్తాయని సంకేతాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న సందర్భంలో అనేకమంది పెద్దలతో మాట్లాడినప్పుడు వొక సలహా వచ్చిందని సిఎం తెలిపారు. 34 వైద్య కళాశాలలు అంటే 34 దవాఖానాలు అని తెలిపారు. వైద్యసేవలు అందుతాయని, వందలాది పడకలతో మంచి వైద్య సౌకర్యాలు వచ్చే అవకాశం ఉంటుందని సిఎం అన్నారు. ఇప్పటికే చాలా విజయాలు సాధించామని, హరీశ్‌రావు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి డైనమిక్‌గా పనిచేస్తున్నారని, మంచి విజయాలు సాధించామన్నారు. టిమ్స్ బ్యానర్ కింద గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, ఎర్రగడ్డ చెస్ట్ హాస్పటల్‌లో ఒక్కో ఆసుపత్రిలో 1000 పడకలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీతో పాటు పారామెడికల్ కోర్సులు పెట్టమని హరీశ్‌రావుకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. తొలుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రారంభ ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. అనంతరం వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రసంగించారు. సిఎం కెసిఆర్ సందేశంతో సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం... జిల్లాల్లో శుక్రవారం నుంచి నూతన మెడికల్ కాలేజీలు నూతనంగా ప్రారంభమయ్యాయి.

# నటుడు నవదీప్‌ను వెంటనే అరెస్టు చేయొద్దు..

### హైకోర్టు ఆదేశాలు

### ఎ-29గా నవదీప్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ కేసు కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో తాజాగా సినీ నిర్మాత సుశా ంత్ రెడ్డితో పాటు ఓ ఎంపి కుమారుడు, ముగ్గురు నైజీరియన్ల సహా ఎనిమిది మంది పట్టుబడడం తెలిసిందే. వీరి వద్ద నుంచి కొందరు లోకల్ స్మగ్లర్లు డ్రగ్స్ ఖరీదు చేయగా వారి వద్ద నుంచి సినీ నటుడు నవదీప్ కొన్నట్లు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు తేల్చడం విదితమే. ఈ కేసులో సినీ నటుడు న వదీప్ పరారీలో వున్నట్లు టి.నాబ్ అధికారులు చెప్పగా తాను ఎక్కడికి పారిపోలేదని హైదరాబాద్‌లోనే వున్నానని, అధికారులు పొరపాటున వేరే నవదీప్ బదులు తన పేరును చెబుతున్నారని మీడి యాకు చెప్పారు. అయితే వీటిని టి.నాబ్ అధికారులు ఖండించడంతో పాటు టాలీవుడ్‌లో తాజాగా వెలుగు చూసిన డ్రగ్స్ కేసులో నవదీప్ వున్నట్లు తేల్చడంతో పాటు అతన్ని ఎఫ్ఐఆర్‌లో ఎ29గా చేర్చారు. దీనిపై నవ దీప్‌కు నోటీసులు జారీ చేసి, విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా గతంలో కూ డా నవదీప్ డ్రగ్స్ కేసులో అభియోగాలు ఎదుర్కొనడం తెలిసిందే. 2017లో వెలుగు చూసిన కేసును అప్పట్లో అబ్కారీ శాఖ విచారించడం విదితమే. తాజా కేసులో నై జీరియన్ల నుంచి మాదకద్రవ్యాలను ఖరీదు చేసిన వారిని టి.నాబ్ అధికారులు అరెస్టు చేయగా నవదీప్ విషయంలో ఏం జరుగుతుందో...? చూడాల్సి వుంది.

**నవదీప్‌ను అరెస్టు చేయరాదని హైకోర్టు ఆదేశాలు**

ఇదిలావుండగా తాజాగా వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో టి.నాబ్ అధికారులు తనకు నోటీసులు జారీ చేయడంతో పాటు అరెస్టు చేసే వీలున్నందున తనను అరెస్టు చేయకు ండా ఆదేశాలు ఇవ్వాలని సినీ నటుడు నవదీప్ శుక్రవా రం నాడు హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు తదుపరి ఆదే శాలు వెలువడే వరకు నవదీప్‌ను అరెస్టు చేయవద్దని టి.నాబ్ అధికారులకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో నవదీప్‌కు ఊరట లభించినట్లయ్యింది, అయితే నవదీప్ ను అరెస్టు చేయరాదని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ టి.నాబ్ అధికారులు అతన్ని విచారించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# హైదరాబాద్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు

≫ ఆహ్వానం పలికారు. శనివారం ఉదయం పదిన్నరకు తొలుత సిడబ్ల్యుసి పాత కమిటీ సమావేశం జరుగుతుంది. శనివారం నుంచి రెండురోజుల పాటు సమావేశాలు జరుగుతాయి. శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు హోటల్ తాజ్‌కృష్ణలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం అవుతుంది. కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం రానున్నారు. 12.35కు రాహూల్ గాంధీ శంషాబాద్ ఏయిర్‌పోర్టులో లాండ్ అవుతారు. నేరుగాతాజ్ కృష్ణా హోటల్ సిడబ్ల్యుసి సమావేశంకు చేరుకుంటారు ప్రియాంక 12.15కు శంషాబాద్ వస్తారు. కాంగ్రెస్ సిడబ్ల్యుసి కార్యవర్గసభ్యులతో పాటు నాలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు, 29 రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు, సిఎల్‌పి నేతలు హైదరాబాద్‌కు శుక్రవారం రాత్రి నుంచి వస్తున్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మంచిర్యాల జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ శివకిరణ్, నల్లాల శ్రావణి, నల్లాల సందీప్ దుర్గం నరేష్, ముజాహిద్ మెరుగు ప్రభాకర్ మహేందర్, తదితరులు చేరారు.

# గెజిటెడ్ హెడ్మాస్టర్ల బదలీల వెబ్‌ఆప్షన్లకు నేడు తుదిగడువు

### 17న బదలీల ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. గెజిటెడ్ హెడ్మాష్టర్ల బదలీలకు సంబంధించి ఈ నెల 12, 13 తేదిల్లో ఇవ్వాల్సిన వెబ్ ఆప్షన్లలో మార్పులు చేశారు. వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి నేడు(శనివారం) తుది గడువుగా ప్రకటించారు. రేపు(17 ఆదివారం) హెడ్మాష్టర్లకు బదలీ ఉత్తర్వులను ఇవ్వను న్నారు. వాస్తవంగా బదలీ ఉత్తర్వులు ఈ నెల 15న ఇవ్వాల్సి ఉండగా.. కొందరు హెడ్మాష్టర్లు హైకోర్టును ఆశ్రయించడంతోపాటు కటాఫ్ తేది ని సెప్టెంబర్1గా మారుస్తూ గతంలో ఇచ్చిన జీవోను సవరిస్తూ కొత్తది జారీ చేసిన నేపథ్యంలో తేదిలను మార్చుతూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్‌ల సీనియారిటీ జాబితాను శుక్రవారం ప్రకటించారు. సీనియారిటీలో అభ్యం తరాలు ఉంటే ఈ నెల 17 వరకు తెలపడానికి అవకాశం కల్పించారు.

# దీపక్ రావు అరెస్టు


≫ మీడియాకు తెలిపారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయిలో వున్న నేత అరెస్టవడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి. కాగా సంజయ్ దీపక్ రావు కదలికలపై ఎస్ఐబి పోలీ సులు కొంతకాలంగా నిఘా వుంచి హైదరాబాద్‌కు వచ్చిన విషయాన్ని నిర్ధారించుకున్న తరువాత సైబరాబాద్ పోలీసుల సహకారంతో అరెస్టు చేసినట్లు డిజిపి తెలిపారు. మహారాష్ట్రలోని థానే జిల్లా శివగంధానగర్ ప్రాంతానికి చెందిన సంజయ్ దీపక్ రావు 1983..84లో బిటెక్ ఎలక్ట్రానిక్ ఇంజనీర్ చదివారు. జమ్మూ కాశ్మీర్‌లోని ఆర్ఇసీ (ప్రస్తుతం ఎన్ఐటి) నుంచి ఆయన బిటెక్ పట్టా అందుకున్నారు. కమ్యూనిస్టు కార్మిక నాయకుడైన తన తండ్రి నుంచి కమ్యూనిజం గురించి అవగాహన పెంచుకున్న సంజయ్ దీపక్ రావు ఆ తరువాత వామపక్ష తీవ్రవాదం పట్ల ఆకర్షితుడై నక్సలిజం వైపు మళ్లారు. అదే సమయంలోనే జమ్మూ కాశ్మీర్ భారత్ నుంచి విడిపోవాలనే అక్కడి ప్రజలకు ఆయన మద్దతు తెలిపారు. జమ్మూ కాశ్మీర్ నుంచి తిరిగిరాగానే సిపిఐ ఎంఎల్ సిఆర్‌సి గ్రూప్, సిపిఐ ఎంఎల్ రవూఫ్ గ్రూప్‌లో 1999లో చేరారు. అనంతరం కోనాథ్ మురళీథరన్ స్థాపించిన సిపిఐ ఎంఎల్ నక్సల్‌బరి గ్రూప్‌లో చేరి మహారాష్ట్రకు ఇంఛార్జిగా పనిచేశారు. కాగా 2000 జూలైలో మహారాష్ట్రలోని సహంద పోలీసులు సంజయ్ దీపక్ రావును అరెస్టు చేయగా అదే ఏడాది డిసెంబర్ నెలలో బెయిలుపై విడుదలయ్యారు. దీని తరువాత 2002లో సంజయ్ దీపక్ రావు అజ్ఞాతంలో వెళ్లారు. ఈ సమయంలోనే ఆయన ఎపిలోని అనంతపురం జిల్లాకు బదిలీ అయి నక్సల్‌బరీ కార్యకలాపాలను పర్యవేక్షించేవారు. ఇదే సమయంలో 2005లో కర్ణాటకలోని మల్కనూర్ పోలీసులు సంజయ్ దీపక్ రావును అరెస్టు చేయగా ఏడాది తరువాత 2006లో ఆయన బెయిలుపై విడుదలయ్యారు. దీని తరువాత 2007లో కర్ణాటకలోని కోలార్ గనుల వద్ద నక్సలైట్ల కార్యకలాపాల బాధ్యతల కోసం సంజయ్ దీపక్ రావును పార్టీ బదిలీ చేయగా అక్కడ ఆయన ఆశించిన స్థాయిలో సఫలం కాలేకపోయారు. ఇదే సమయంలో అదే ఏడాది మహిళా మావోయిస్టు సరస్వతిని వివాహం చేసుకున్నారు. దీని తరువాత 2009లో సంజయ్ దీపక్ రావు సిపిఐఎంఎల్ నక్సల్‌బరీ గ్రూప్‌ను సిపిఐ మావోయిస్టులో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారు. అనంతరం సంజయ్ దీపక్ రావును సిపిఐ మావోయిస్టు పార్టీ ఛత్తీస్‌ఘడ్‌లోని మాద్ అనే ప్రాంతానికి చర్చలకు ఆహ్వానించింది. అనంతరం 2014లో సిపిఐ ఎంఎల్ నక్సల్‌బరీ అధినేత మురళీథరన్‌తో పాటు సంజయ్ దీపక్ రావు తదితరులు మాద్‌కు వెళ్లి తమ పార్టీని సిపిఐ మావోయిస్టులో విలీనం చేశారు. అనంతరం సంజయ్ దీపక్ రావును మావోయిస్టు పార్టీ పశ్చిమ కనుమల స్పెషల్ జోనల్ కమిటీ కేంద్ర కమిటీ సభ్యుడిగా నియమించడంతో పాటు కర్ణాటక, కేరళ, తమిళనాడు, మహారాష్ట్రల బాధ్యతలను కూడా అప్పగించింది.

# పిఎం విశ్వకర్మ పథకం కింద గ్రామీణ చేతివృత్తులకు ఉచిత ఆర్థిక సాయం



● రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** పిఎం విశ్వకర్మ పథకం కింద గ్రామీణ చేతి వృత్తుల వారికి, కులవృత్తు వారికి నైపుణ్య శిక్షణకు అవసరమైన ఆధునిక పనిముట్లు, యంత్రాలు, వాటి పరికరాలు కొనుగోలు కోసం నరేంద్రమోడి ప్రభుత్వం ఉచిత ఆర్థిక సాయం అందించనుందని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, విఠల్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, కులవృత్తులు, చేతి వృత్తుల మీద ఆధాపడింది. నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పేదల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఇందే సందర్భంగా బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణంగా కొత్తపథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించనున్నారు. రూ.13వేల కోట్లతో ప్రవేశపెట్టిన ఈ స్కీంతో 30లక్షల కుటుంబాలకు లబ్ధి జరగనుందన్నారు. ఏపి, తెలంగాణలో రాష్ట్రాల్లో నాలుగున్నర లక్షల మందికి ఈ స్కీంతో ప్రయోజనం చేకూరనుందన్నారు.



పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌పై

# కొవిడ్ నీలినీడలు

**లాక్‌డౌన్‌లో వెళ్లిన లేబర్‌లో సగానికిపైగా తిరిగిరాని వైనం**


**కొవిడ్ అనంతర జబ్బులతో తగ్గిన మ్యాన్ డేస్**

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** వినాయకుడి పెళ్ళికి అన్ని విఘ్నాలే అన్నట్లుగా పాలమూరు రంగారెడ్డి లిఫ్ ఇరిగేషన్ పథక నిర్మాణం అనేక విఘ్నాలతో దినదిన గండంలా పనులు జరిగాయి.2014 ఎన్నికల సందర్భంగా పిఆర్‌ఎల్‌ఐకి జివో జారీచేసి జూరాలనుంచి నీటిని ఎత్తిపోయాలని జివో జారీచేశారు. శ్రీశైలం వద్ద 11వేల క్యూసెక్కులను తరలించే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలరేటర్ సామర్థ్యాన్ని అదనంగా 44వేలకు విస్తరించి మొత్తం 55వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తూ కృష్ణాబేసిన్ ఆవల ఏలాంటి అనుమతులు లేకుండా 300 టిఎంసిల నీటితో రాయలసీమలో ప్రాజెక్టులు కట్టడంను కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. శ్రీశైలం జలాశయంలో న్యాయమైన నీటి హక్కును పొందేందుకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పిఆర్‌ఎల్‌ఐ కి నీటి వసతి కల్పించుకుంటామని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఖరాఖండిగా చెప్పడమే కాదు ఆ దిశగ అడుగులు వేశారు. దీనితో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో పాటుగా కొంత మంది స్థానిక తెలంగాణ నాయకులు కూడా పిఆర్‌ఎల్‌ఐ నిర్మాణం చేయవద్దని న్యాయస్థానాలను ఆశ్రయించారు. పాలమూరు రంగారెడ్డి పనుల జాప్యంకు వివాదాలు కారణం ఒక వైపు కాగా మరోవైపు కోవిడ్ మహమ్మారి కూడా ఈ సాగునీటి పథకం నిర్మాణంకు అడ్డుపడింది. ఇప్పటికి పరోక్షంగా పడుతూనే వుంది. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్‌ఇరిగేషన్ పథకం కోసం రూ.35,200 కోట్లు వ్యయం చేయడానికి పరిపాలన అనుమతులు లభించాయి. ఇప్పటి వరకు 26,262 కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం వ్యయం చేసింది. కోవిడ్ కారణంగా లాక్ డౌన్ రావడంతో 2001లో సుమారు ఆరేడు నెలలు పనులు నిలిచిపోయినాయి. లాక్‌డౌన్ తరువాత సుమారు 23శాతం మంది లేబర్ తిరిగి రాలేదు. వచ్చిన లేబర్ కూడా నేటికి కోవిడ్ అనంతరం వ్యాధులతో వారి పనిచేసే సామర్థ్యం కూడా తగ్గిపోయింది. దీనితో పనులు సాగుతున్నా లేబర్ అనారోగ్యం కూడా పాలమూరు రంగారెడ్డి పథకం పనులు ప్రభుత్వం ఎంత త్వరగా పూర్తిచేద్దామని తొందర పడినా అవి ముందుకుసాగంలో అనేక రూపాలలో ప్రతిబంధకాలు ఎదురైనాయి. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఆనాటి పాలకులు చేసిన లోపభూయిష్ట విధాన పరమైన నిర్మాణాలు కూడా పాలమూరు రంగారెడ్డి పథకంలో తొలి మూడు స్టేజిల్లో సమాంతంగా నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. భవిష్యత్ అవసరాలను ఆనాటి పాలకులు పెద్ద మనస్సుతో ఆలోచించితే రోజుకు ఒకటిన్న టిఎంసి నీటిని తరలించే విధంగా మౌలిక వసుతులు నిర్మాణాలు వుపయోగపడేవి. కేవలం 800క్యూసెక్కులు తరలించే విధంగానే కల్వకుర్తి మోటార్లు ఒక్కొక్కటి వుండటంతో కొత్తగా 3200 క్యూసెక్కుల నీటిని తోడి పోసేందుకు వీలుగా పంపులు ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది.

# దక్షిణ తెలంగాణ ఇక సస్యశ్యామలం

- పాలమూరు-రంగారెడ్డికి బాహుబలి పంపులు ఆకర్షణ
- 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు.. నేడు ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల దశాబ్దాల స్వప్నం సాకారమైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 35 లక్షల ఎకరాల సాగుయోగ్యమైన భూమి ఉన్నప్పటికి నీటి వసతిలేక కూలి పనుల కోసం పొట్టచేతబట్టుకొని వలసవెళ్ళిన ప్రజల కష్టాలకు ఇక కాలం చెల్లిపోతున్న తరుణం ఆసన్నమైనది. పాలమూరు-రంగారెడ్డి పథకం తో దక్షిణ తెలంగాణ సస్యశ్యామలంగా మారనుంది. రాష్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వల్ల దక్షణి తెలంగాణలో సాగునీటి,తాగునీటి అవసరాలు తీరుతాయి. శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను 60 వర్షపు రోజులలో రోజుకు 1.5 టిఎంసిల చొప్పున 90 టిఎంసిలను ఎత్తిపోసేందుకు ఆరు జలాశయాలను నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు స్వప్నం సాకారం అవడంతో పాలమూరు రంగారెడ్డి దక్షిణ తెలంగాణకు వరప్రదాయినిగా మారింది. ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యూహరచన, నీటిరంగంపై ఆయనకు ఉన్నపరిజ్ఞానం మొండి పట్టుదల వెరశి మానవ అద్భుతం ఆవిష్కరించబడుతోంది. 2015లో ఈ పథకంకు ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అడ్డుపడి అభ్యంతరం చెపపడంతో కెసిఆర్ శపథం చేశారు. ఆయన శపథంచేసినట్లుగానే వెయ్యిమంది చంద్రబాబులు వచ్చి అడ్డుపడినా జూరాల నుంచి కాదు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచే దక్షిణ తెలంగాణకు నీటిని తరలిస్తాం... అన్నారు. నేడు తరలించే కార్యక్రమం కోసం ఒక మోటర్‌ను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించనున్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో 67.67 టిఎంసిల నీటి సామర్థ్యంతో మొత్తం ఆరు జలాశయాలు 12లక్షల 30 వేల ఎకరాలకు సాగు నీటి వసతి 1200 గ్రామాలకు తాగునీరు అందిచడానికి వీలుగా చేపట్టిన నిర్మాణాలు తెలంగాణ సమాజంకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అంకితం చేయనున్నారు. గోదావరి కృష్ణా నదులు తెలంగాణ పీఠభూమి ఎత్తుకంటే తక్కువ ఎత్తులో ప్రవహిస్తుండటంతో ఆ నదుల నీటిని తరలించడానికి లిఫ్ట్‌లే ఆధారం. పుట్టంగండి వద్ద కట్టిన ఎలిమినేటి మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం 2004కట్టినది విజయవంతం కావడంతో తెలంగాణలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రాజెక్టు నిర్మాణం శకం మొదలైంది. దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టులు సఫలమైన స్ఫూర్తితో నార్లాపూర్ శ్రీశైలం బ్యాక్ వాటర్ ఎత్తి పోసేందుకు సర్జ్‌పూల్ పంపును కట్టి పక్కనే అంజనగిరి జలాశయంలోకి ఎత్తి పోస్తారు. 6.55 టిఎంసిల నీటిని నిలువ చేసే సామర్థ్యం ఈ రిజర్వాయర్‌కు వుంది. ఆసియాలోనే అతి పెద్దదైన సర్జ్‌పూల్ పంపు హౌజన్‌ను ఏదులవద్ద నిర్మించారు. ఇక్కడి జలాశయంలో 6.55 టిఎంసిల నీటని నిలువ చేసే సామర్థ్యం కలిగివుంది. ఈ రెండు జలాశయాలు పూర్తిగా తాగునీటి అవసరాలు మాత్రమే తీర్చుతాయి. వట్టెం గ్రామంలో వెంకటాద్రి జలాశయం 16.74 టిఎంసిల నీటిని నిల్వచేసే సమర్థ్యంతో నిర్మించారు. వెంకటాద్రి జలాశయంతో ఒక లక్షా 29వేల ఎకరాలు సాగు విస్తీర్ణంకు నీటి వసతి కల్పిస్తుంది. కరివేద గ్రామంలో నిర్మించిన కురుమూర్తి రాయ జలాశయంలో 19 టిఎంసిల నీరు నిల్వచేవయడానికి వీలవుతుంది. ఒక లక్షా 46వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం వుంది. ఉద్దండపూర్ జలాశయంలో 16.03 టిఎంసిలనీరు నిల్వ చేయనున్నారు. ఐదులక్షల 42వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు వీలవుతుంది. కెపిలక్ష్మీదేవిపల్లి 2.80 టిఎంసిలు 4,13,000 ఎకరాలకు సాగు నీరు అందించడానికి ఈ జలాశయం ఉపయోగపడుతుంది. ఈ జలాశయం నిర్మాణం ప్రస్తుతానికి ప్రభుత్వం తాత్కాలికంగా పక్కనబెట్టింది.



**బాహుబలి మోటార్లతో ఆరు జిల్లాలకు పారకం**

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌లోని నాలుగు పంపు హౌజ్‌లలో 145 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిని 34 పంపులు ఏర్పాటు చేశారు. అత్యధిక సామర్థ్యం కలిగిన పంపుల వినియోగంలో కాళేశ్వరం ప్రాజెక్టుదే ఇప్పటి వరకు రికార్డు, ఆ రికార్డును పాలమూరు రంగారెడ్డి బద్దలు కొట్టింది.ప్రపంచంలో ఎక్కడ వినియోగించని విధంగా మూడు పంప్‌హౌజ్‌లతో 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన తొమ్మిది మహాబాహుబలి మోటార్లను పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో ఏర్పాటు చేశారు. ఈ మోటార్లను దేశీయ దిగ్గజ కంపెనీ కేంద్రప్రభుత్వ సంస్థ బిహెచ్‌ఇఎల్ సంస్థ తయారించింది. 672 మీటర్ల గరిష్ఠ ఎత్తులో నీటిని పంపింగ్ చేసే శక్తి వీటికి వుంది. 61.57 కి.మి సొరంగమార్గాలు,915.47 కి.మి ప్రధాన కాలువలు కలిగిఉన్న పిఆర్‌ఎల్ఇ ప్రాజెక్టు నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్,నారాయణ్‌పేట, రంగారెడ్డి, వికరాబాద్, నల్లగొండ జిల్లాలకు లబ్ది కలుగుతుంది. మొత్తం ఐదు లిఫ్టులు ఆరు రిజర్వాయర్లతో ఈ పథకం ఆరుజిల్లాలో సాగునీటి వసతి కల్పిస్తుంది.

**సాగుకోసం 79 టిఎంసి వినియోగ లక్ష్యం**

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంనుంచి 79 టిఎంసిల నీటిని తరలించి 19 నియోజకవర్గాల్లో సాగు నీటిని అందించి స్థిరీకరణ చేయాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, కొండగల్, నారాయణపేట,మక్తల్, దేవరకద్ర, జడ్చర్ల, కల్వకుర్తి, అచ్చంపేట, పరిగి, వికరాబాద్, తాండూర్, చేవెళ్ళ షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, దేవరకొండ, ముగునుగోడు నియోజకవర్గాల్లోని 62 మండలాలలోని 1131 గ్రామాలకు కొత్తగా నీటి లభ్యత ఏర్పడుతుంది. తాగునీటికి 7.15 టిఎంసిలు, సాగుకు 79టిఎంసిలు, పరిశ్రమల వినియోగానికి 3 టిఎంసిలు నీటిని కేటాయించుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేశారు.



బీడీ కార్మికుల మహాధర్నాలో అభివాదం చేస్తున్న నాయకులు

## బీడీ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగణ రాష్ట్రంలో ఉన్న బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా నెలకు 2,016 రూపాయలు జీవనభృతి ఇవ్వాలని తెలంగాణ బహుళజన బీడీ కార్మికసంఘం (బిఎల్‌టియూ) అధ్యక్షులు సిరిగాద సిద్ధిరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బిఎల్‌టియూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీడీ కార్మికుల ఆకలి కేక మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్యాకర్లు, బట్టి, చాటన్ టేకేదార్లు, మునీమ్‌లు అందరికీ సంక్షేమపథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా బీడీ పరిశ్రమ సంక్షభంలో పడిందని ఆరోపించారు. 2010లో బీడీకార్మికులు పోరాడి సాధించుకున్న జీవో నెంబర్ 41ని పటిష్టంగా అమలుచేయాలని, బీడీ పరిశ్రమపై విధించిన కోప్టా చట్టంను, జీఎస్టీని తొలగించాలని కోరారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం బీడీ కార్మి కులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, అర్హులైన బీడీ కార్మి కులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షం పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎల్‌ఎఫ్ ఛైర్మన్ నల్లా సూర్యప్రకాష్, సీపీఎం నాయకులు పి.భాస్కర్, బాల మల్లేష్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్‌బీడీకార్మికులు పాల్గొన్నారు.

# అత్యంత అవినీతి ప్రభుత్వం బిఆర్‌ఎస్ సర్కారు

కాంగ్రెస్ విజయభేరి సభ

6 ఎన్నికల వాగ్దానాలను ప్రకటించనున్న సోనియా : ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం బిఆర్‌ఎస్ ప్రభుత్వం అని ఎఐసిసి సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్ ఆరోపించారు. శుక్రవారం తుక్కుగూడలో విజయభేరి ఏర్పాట్లు పరిశీలించి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ ఇచ్చి హామి నిలబెట్టుకున్నారు కానీ దురదృష్టవశాత్తు ఇక్కడ అవినీతి ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆయన ఆరోపించారు. బిజెపి పాలనలో జాతీయ ఎక్కడున్నదని ప్రశ్నించారు. శనివారం 2 గంటలకు సమావేశం జరుగుతుందని అన్నారు. ఆదివారం పదిన్నరకు ఎక్స్‌టెండెడ్ సిడబ్ల్యుసి సమావేశం వుందనిఆయనతెలిపారు. 90 మంది సిడబ్ల్యుసి సభ్యులు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సిఎల్‌పి నాయకులు హాజరవుతారు. తుక్కుగూడలో ఆదివారం నిర్వహించనున్న విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటిస్తారని ఆయన తెలిపారు. సిడబ్ల్యుసి సమావేశం తొలిసారి హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సిడబ్ల్యుసి సమావేశాలతో తెలంగాణలో రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని తెలిపారు. భారత జోడోయాత్రతో కర్నాటకలో అధికారం వచ్చిందని తెలంగాణలో కూడా భారత్ జోడో సిడబ్ల్యుసి సమావేశాలతో అధికారంలోకి వస్తామని ఆయన జోస్యం చెప్పారు.

**రాహూల్‌ను విమర్శించడం కాదు..**

**కవితపై దృష్టి పెట్టుకో: జైరామ్ రమేష్**

రాహూల్ గాంధీని విమర్శించడం మాని కవిత ఇడి కెసులపై దృష్టిపెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మంత్రి కెటిఆర్‌కు సహాఇచ్చారు. భారత్ జోడో యాత్ర తరువాత కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని రమేష్ అన్నారు. విజయభేరి సభ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని ఆయ చెప్పారు. ఢిల్లీలో మోడి తెలంగాణలో కెసిఆర్ అరాచక పాలన చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలన రావడం ఖాయమని దేశవ్యాప్తంగా ఇపుడు కాంగ్రెస్ గాలి వీస్తున్నదని అని ఆయన అన్నారు. సిఎంలు, పాల్గొంటారని తెలిపారు. విజయభేరిలో ఐదు గ్యారెంటీలు ప్రకటిస్తారు.



శుక్రవారం తుక్కుగూడలో విజయభేరి ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎఐసిసి సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్, పార్టీ రాష్ట్ర చీఫ్ రేవంత్‌రెడ్డి తదితరులు

**రాజకీయాలకు అతీతంగా సోనియాకు**

**స్వాగతం: టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

రాజకీయాలకు అతీతంగా సోనియాగాంధీకి మేధావులు ఉద్యమకారులు, విద్యార్థులు, నిరుద్యోగులు స్వాగతం పలుకడానికి స్వచ్ఛందంగా రావాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తుక్కుగూడలో విజయభేరి సభ ఏర్పాట్లును ఏఐసిసి ప్రధాన కార్యదర్శులు కెసి వేణుగోపాల్, జైరాం రమేష్‌తో కలిసి పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడినారు. విజయభేరిలో సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలు ప్రకటిస్తారని తెలిపారు. కరీంనగర్ సభలో సోనియాగాంధీ తెలంగాణ ఇస్తానని హామి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. కుటిల రాజకీయాలతో కాంగ్రెస్ సభ జరుగకుండా చేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ సభకు రైతులు ముందుకు వచ్చి స్థలం ఇచ్చారని ఆయన అభినందించారు. కెటిఆర్ అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని అధికార మదం ఎక్కిన కెసిఆర్ కెటిఆర్‌లకు ప్రజలు సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం..

## సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సు ప్రీం కోర్టులో నిరాశ ఎదురయ్యింది. సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన తేదీకి సుప్రీం కోర్టు దీనిని అక్టోబర్ నాలుగవ వాయిదా వేసి ంది. జస్టిస్ భట్టీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తన భార్య అనారోగ్యంతో బాధపడు తుందని, ఆమె ఆరోగ్యం క్షీణిస్తుండడంతో తనకు బె యిలు మంజూరు చేయాలని సిసోడియా సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. సిసోడియా తరపున ఆయన న్యాయవాది వాదనలు వినిపించారు. తన క్లయింట్ బెయిల్ పిటిషన్‌ను వెంటనే విచారించాలని కోరారు. దీనిపై భట్టీ నేతృత్వంలోని ధర్మాసనం విచారించి బెయిల్ పిటిషన్‌పై సిబిఐ. ఈడీ నుంచి అభ్యంతరాలు వున్నందున వెంటనే విచారించడం కురదదని పేర్కొంది. దీనిపై తదుపరి విచారణను అక్టోబర్ నాలుగవ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 26వ తేదీన సిసోడియాను సి బిఐ అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్నారు. ఇదే సమయంలో మనీలాండరింగ్ కేసులో ఇడి వేరుగా సిసోడియాపై కేసు నమోదు చేసింది.

## బండి సంజయ్ క్రాస్‌ఎగ్జామినేషన్ పూర్తి.. విచారణ 20కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంలో బిజెపి నేత,ఎంపీ బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయింది. సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ వాంగ్మూలాన్ని అడ్వొకేట్ కమిషనర్ నమోదు చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ ఎన్నికను కొట్టివేసి... తనను ప్రకటించాలని కోరుతూ బండి సంజయ్ 2019లో హైకోర్టులో పిటీషన్ వేశారు. సాక్షుల విచారణ,ఆధారాల పరిశీలన కోసం రిటైర్డ్ జిల్లా జడ్జిని అడ్వొకేట్ కమిషనర్‌గా హైకోర్టు నియమించింది. అడ్వొకేట్ కమిషనర్ ఎదుట బండి సంజయ్ గతంలో హాజరై వివరాలు సమర్పించి, వాంగ్మూలం ఇచ్చారు. పిటీషనర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని గంగుల కమలాకర్ తరఫు న్యాయవాది కోరడంతో అడ్వొకేట్ కమిషనర్ అంగీకరించారు. పార్లమెంట్ సమావేశాలు,వ్యక్తిగత పనులు,అమెరికా పర్యటన తదితర కారణాలతో క్రాస్ ఎగ్జామినేషన్‌కు పలుమార్లు వాయిదా కోరడంతో ఇటీవల అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు... సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించాలని బండి సంజయ్‌ను ఆదేశించింది. హైకోర్ట ఆదేశాల మేరకు సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించిన సంజయ్... క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేశారు. గంగులు కమలాకర్ ఎన్నిక వివాదంపై విచారణ సెప్టెంబర్ 20న జరగనుంది.

# సాధారణంగా టెట్ పేపర్-1, కఠినంగా పేపర్-2 సబ్జెక్టులు

- పేపర్-1కి 1139.. పేపర్-2కి 913 పరీక్షాకేంద్రాలు
- 27న ఫలితాలు వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్ష శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగింది. పటాన్‌చెర్వులో టెట్ పరీక్షకు హాజరైన 8 నెలల నిండు గర్భిణి మృతి చెందింది. టెట్ పరీక్ష ఫలితాలను ఈ నెల 27న విడుదల చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన టెట్ పరీక్షలో పేపర్-1 గతం కంటే సాధారణంగా వచ్చిందని.. పేపర్-2లోని గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు గతం కంటే కఠినంగా ఉన్నాయని అభ్యర్థులు చెబుతున్నారు. పేపర్-1 పరీక్షకు హాజరైన వారిలో 45 నుంచి 60 శాతం మంది అర్హత సాధించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. గతంలో కూడా పరీక్ష రాసి ఉండి ఈ సారి కూడా రాసిన వారికి 85 నుంచి 100 మార్కులు వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు.

**టెట్ పేపర్-1కి 84.12 శాతం..**

**పేపర్-2కి 91.11 శాతం హాజరు**

పేపర్-1ను ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు.. పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 22,572 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. టెట్ పరీక్షా కేంద్రాలున్న విద్యా సంస్థలకు గురువారం నుంచే సెలవు ప్రకటించిన అధికారులు.. ఆయా పరీక్షా కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేశారు. పేపర్-1కి రాష్ట్ర వ్యాప్తంగా 1139 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2,69,557 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,26,744 మంది (84.12 శాతం) పరీక్షకు హాజరయ్యారు. ఇక పేపర్-2కి సంబంధించి 913 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2,08,498 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకుంటే వారిలో 1,89,963 మంది (91.11 శాతం) పరీక్షకు హాజరు కానున్నట్టు అధికారులు ప్రకటించారు.



సిటీ ట్రాఫిక్ పోలీసు విభాగం కొత్తగా కొనుగోలు చేసిన వైర్‌లెస్ సెట్ల (మాన్‌పాక్‌లు)ను పరిశీలిస్తున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులున్నారు

## సిటీ ట్రాఫిక్ పోలీసులకు కొత్త వైర్‌లెస్ సెట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** నగర ట్రాఫిక్ పోలీసుల విధి నిర్వహణ మరింత సులభతరం చేసేం దుకు అధునాతన టెక్నాలజితో కూడిన మాన్‌పాక్‌లు అందుబాటులోకి వచ్చాయి. మొత్తం వెయ్యి మాన్‌పాక్‌లు అందుబాటులోకి రాగా వీటిని సిటీ కొత్వాల్ ఆనంద్ శుక్రవారం నాడు ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసుల విధుల నిర్వహణ కష్టతరంగా మారుతున్న తరుణంలో కొత్త మాన్‌పాక్‌లు వారికి సహాయపడతాయని అన్నారు. దేశంలోనే తొలిసారిగా ఒక కమిషనరేట్‌లో వెయ్యి మాన్ పాక్‌లు రావడం ఇదే మొదటిసారిగా ఆయన తెలిపారు. ఈ మాన్ పాక్‌లు తేలికపాటి బరువుకలిగి వుండడంతో పాటు ఎక్కువ నాణ్యత కలిగినవిగా ఆయన తెలిపారు. బ్యాటరీ కూడా ఎక్కువ సమయం వచ్చేలా తయారు చేశారని ఆయన అన్నారు. ముఖ్యమైన బందోబస్తుల సమయంలో ఇవి ట్రాఫిక్ పోలీసులకు దోహదపడతాయని ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు, డిసిపి రాహుల్ హెగ్డే తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ఏర్పాటుతో చరిత్ర సృష్టించిన కెసిఆర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**వరి ధాన్యం ఉత్పత్తి.. డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ 1**

**రాష్ట్రంపై ప్రధాని మోడీకి పగ: మంత్రి కెటిఆర్**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటుతో ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఒక కొత్త చరిత్ర సృష్టించారని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను సిఎం కెసిఆర్ వర్చువల్ విదానంలో శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ దేశంలోని 28 రాష్ట్రాల్లో 57 శాతం డాక్టర్లను ఉత్పత్తి చేస్తుండగా తెలంగాణలో సంవత్సరంలో 43 శాతం డాక్టర్లను ఉత్పత్తి చేస్తోందన్నారు. దాన్యం ఉత్పత్తిలోను...డాక్టర్ల ఉత్పత్తిలోను కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందన్నారు. లక్ష జనాభాకు 22 మంది డాక్టర్లతో కూడ నంబర్‌వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో పాటు అన్ని జిల్లాల్లో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశమన్నారు. రాష్టం రాకముందు ఉమ్మడి 10 జిల్లాలో ఐదు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. 65 ఏండ్లు పరిపాలించిన మహనాయకులు మాకే అవకాశం ఇవ్వండి అంటున్నారని కెటిఆర్ విమర్శించారు. తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలలో 21 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామని వచ్చే ఏడాది 8 కళాశాలలు పూర్తి చేస్తామని తెలిపారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోడి తెలంగాణపై పగబట్టాడని తెలంగాణకు మెడికల్, నర్సింగ్ కళాశాలు, నవోదయ పాఠశాలలు ఇవ్వలేదని, దండం పెట్టి, దరఖాస్తులు చేసిన ఇవ్వలేదన్నారు. మోడి ఇచ్చిన ఇవ్వకున్న ఇక్కడ ఉన్న బండి, గుండు సహాకరించకపోయిన తెలంగాణ సొంత నిధులతో కెసిఆర్ దేశానికే దారి చూపించే స్థాయికి చేరుకుందని కెటిఆర్ తెలిపారు. కెసిఆర్‌ను ఆగం చేయడానికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నారని చావునోట్లో తలపెట్టి వచ్చి తెలంగాణ తెచ్చిన నాయకుని చేతిలో తెలంగాణను పెడుదామా...డిల్లీకి గులాంలా ఉండే ఆ సన్నాసుల చేతిలో పెడుదామా...ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒక మెడికల్ కళాశాల కావాలన్న..పార్టీ టికెట్లు కావాలన్నా..డిల్లీని అడిగే నాయకుల చేతిలో పెడుదామా అని ప్రశ్నించారు. గల్లీలో ఉన్నవారే మా బాస్‌లని 65 ఏండ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను స్వరాష్ట్రం సాదించిన తరువాత చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాధవి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి పాల్గొన్నారు.

# టోకు ధరల ద్రవ్యోల్బణం ప్రతికూలమే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** టోకు ధరల ద్రవ్యోల్బణం ఆగస్టులో వరుసగా ఐదవ నెలలో 0.52శాతం వద్ద ప్రతికూల స్థాయిలోనే ఉంది. జులైలో డబ్ల్యుపిఐ ద్రవ్యోల్బణం 1.36శాతం వద్ద ఉంది. వాణిజ్యం అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం ఈ సంవత్సరం ఆగస్టులో ద్రవ్యోల్బణం ప్రతికూల రేటు మినరల్ ఆయిల్స్, బేసిక్ మెటల్స్, కెమికల్ ప్రొడక్ట్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ ధరలు తగ్గుముఖం పట్టాయి. ద్రవ్యోల్బణం రేటు ఆగస్టు 2023లో 2.37శాతంగా ఉంది. ఇది జులైలో 2.51 శాతంగా ఉంది. ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 10.60శాతం వద్ద రెండంకెల స్థాయిలోనే ఉంది. కానీ ఈయేడాది జులైలో 14.25శాతం కంటే తక్కువగా ఉంది. జులై 2023తో పోలిస్తే ఆగస్టు 2023 నెలలో డబ్ల్యుపిఐ సూచికలో నెలవారీ మార్పు 0.33శాతంగా ఉంది. కేంద్రం డేటా ప్రకారం జులై 2023తోపోలిస్తే 2023 ఆగస్టులో మినరల్‌ఆయిల్స్ 4.02శాతం, విద్యుత్ 1.79 శాతం ధరలు పెరిగాయి. ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల ఆగస్టులో 10.6శాతంగా ఉంది. ఇది జులైతో 14.25శాతంగా ఉంది. అంటే ఫుడ్




బాస్కెట్ ధరల పెరుగుదల శాతం తగ్గుముఖం పట్టింది. అంటే ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల శాతం తగ్గుముఖం పట్టింది. కూరగాయలు, పప్పులు, ఉల్లి ధరలు ఇప్పటికీ అధికంగానే ఉన్నాయి. తృణధాన్యాలు 11.85శాతం, పప్పులు, ఉత్పత్తులు 13.04శాతం, సుగంధ ద్రవ్యాలు 23.19 శాతం, పాల ఉత్పత్తుల్లో 7.73 శాతం ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతోంది. ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం గత నెల రోజులుగా అనేక చర్యలు చేపట్టింది. 5 మిలియన్ టన్నుల గోధుమలు, 2.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విడుదల చేయాలని నిర్ణయించింది. మినప, కంది పప్పుపై పరిమితులను విధించింది. గోధుమలు, బాస్మతీయేతర వైట్ రైస్, చక్కెరపై ఎగుమతి నిషేధం విధించింది. ఉల్లి ఎగుమతులపై 40శాతం సుంకం విధించింది.

## టైమ్ మ్యాగజైన్ జాబితాలో ఇన్ఫోసిస్

**ముంబై, సెప్టెంబరు 15:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ లిమిటెడ్ టైమ్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 అత్యుత్తమ కంపెనీల లిస్ట్‌లో చోటు సంపాదించుకుంది. అంతేకాకుండా ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారతీయ సంస్థ ఇన్ఫోసిస్ మాత్రమే కాకుండా విశేషం. ప్రపంచ దిగ్గజ కంపెనీలకు ధీటుగా 64వ స్థానంలో ఇన్ఫీ తన ప్రత్యేకతను చాటుకుంది. అలాగే

ప్రపంచంలోని తొలి మూడు ప్రొఫెషనల్ సేవల కంపెనీలలో ఒకటిగా కూడా ఇన్ఫోసిస్ నిలిచింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్న కంపెనీల ర్యాంకింగ్ మొత్తం 750 కంపెనీలను పేర్కొన్నాయి. అయితే ఇన్ఫోసిస్‌తో పాటు, మరో ఏడు భారతీయ కంపెనీలు 750 కంపెనీలున్న టైమ్ జాబితాలో ప్లేస్ దక్కించుకున్నాయి. ఆన్‌లైన్ డేటా ప్లాట్‌ఫారమ్ స్టాటిస్టా సంకలనం చేసిన 2023 ప్రపంచ అత్యుత్తమ కంపెనీల టాప్ 100 జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఇన్ఫోసిస్. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఆల్ఫాబెట్ మెటా లాంటి టెక్ కంపెనీలు టాప్‌లో ఉన్నాయి. రాబడి వృద్ధి, ఉద్యోగుల సంతృప్తి సర్వేలు, పర్యావరణ హిత విధానాలు, సామాజిక, కార్పొరేట్ గవర్నెన్స్ డేటా ఆధారంగా ఆ ర్యాంకింగ్‌లను కేటాయించారు.




ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపించిన తయారీదారులు, వినియోగ వస్తువుల కంపెనీలు, ఫాస్ట్ మూవింగ్ టెక్ రాంకింగ్‌లున్నాయి. ఇక ఈ జాబితాలో విప్రో లిమిటెడ్ 174వ స్థానంలో, మహీంద్రా గ్రూప్ 210వ స్థానంలో, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 248వ స్థానంలో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ 262వ స్థానంలో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 418వ స్థానంలో, డబ్ల్యుఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ 596వ స్థానంలో, ఐటిసి లిమిటెడ్ 596వ స్థానంలో నిలిచాయి.

## రూ.90వేల కోట్ల ఆన్‌లైన్ విక్రయాలు: రెడ్‌సీర్ అంచనా!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రాబోయే పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ విక్రయాల జోరు కొనసాగనున్నట్లు మార్కెట్ రీసెర్చ్ సంస్థ 'రెడ్‌సీర్ స్ట్రాజీ కన్సల్టెంట్స్' అంచనా వేసింది. దాదాపు రూ.90వేల కోట్లు విలువ చేసే విక్రయాలు జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఈ లెక్కన ఈ యేడాది 18-20శాతం వరకు వృద్ధి నమోదవుతుందని తెలిపింది. లాభాలు, వాణిజ్య ప్రకటనలు, ప్రమోషన్ ఆదాయం పరంగా చూస్తే మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి భారీ గణాంకాలు నమోదయ్యే అవకాశం ఉందని రెడ్‌సీర్ అంచనా వేస్తోంది. కనీసం 14 కోట్ల మంది ఆన్‌లైన్ షాపింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపింది. వీరంతా పండుగ సీజన్‌లో కనీసం ఒక్కసారైనా ఆన్‌లైన్ లావాదేవీ జరుపుతారని అంచనా వేస్తోంది. కొవిడ్ నేపథ్యంలో గత మూడేళ్లగా విక్రయాలు నెమ్మదించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ సారి షాపింగ్ సెంటిమెంట్ బలంగా ఉంటుందని తెలిపింది. పండుగ సీజన్‌లో పదేళ్లగా ఇ-కామర్స్ సంస్థలు ప్రత్యేక విక్రయాలను నిర్వహిస్తున్నాయి. ఈ కాలంలో 'స్థూల సరుకుల విక్రయ విలువ' దాదాపు 20శాతం పెరిగింది. షాపింగ్‌లో పాల్గొనే వారి సంఖ్య కూడా 15శాతం పుంజుకుంది. 2014లో మొత్తం యేడాదిలో ఇ-కామర్స్ వేదికగా జరిగిన స్థూల సరుకుల విక్రయాల విలువ 27వేల కోట్ల రూపాయలు. 2023లో అది 5.25 లక్షల కోట్ల రూపాయలకు చేరుతుందని రెడ్‌సీర్ తాజాగా అంచనా వేసింది.



# గోధుమ ధరలు పైపైకి

**వాణిజ్యం**

**ముంబై, సెప్టెంబరు 15:** దేశంలో గోధుమల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలకు ముందు గోధుమల ధరలు పెరగడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని 3వేల టన్నుల నుంచి 2వేల టన్నులకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చింది. ఇటీవలి కాలంలో గోధుమ ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని, స్టాక్ పరిమితిని సమీక్షించామని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. సెప్టెంబరు 14, 2023 నుంచి వ్యాపారులు, టోకు వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు స్టాక్ పరిమితిని తగ్గించినట్లు చెప్పారు. నిల్వ పరిమితిని 2వేల టన్నులకు తగ్గించినట్లు వివరించారు. అంతకు ముందు జూన్ 12, 2023న ప్రభుత్వం గోధుమ వ్యాపారుల కోసం మార్చి 2024 వరకు 3వేల టన్నుల గోధుమ స్టాక్ పరిమితిని విధించింది. ప్రస్తుతం దీన్ని 2వేల టన్నులకు తగ్గించింది. గత నెలలో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఎన్‌సిడిఎక్స్‌లో గోధుమ ధరలు నాలుగు శాతం పెరిగాయి. గోధుమల ధరల క్వింటాల్‌కు రూ.2,550కి పెరిగింది. దేశంలో తగినంత గోధుమ లభ్యత ఉందని, అయితే కొందరు కృత్రిమంగా గోధుమల కొరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందని ఆహార కార్యదర్శి చెప్పారు. గోధుమ దిగుమతులపై పన్నును



ఎత్తివేసే యోచన ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేశారు. రష్యా నుంచి గోధుమల దిగుమతిపై ప్రభుత్వ వైఖరిని కూడా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అలాంటి ప్రణాళిక లేదని అన్నారు. ఆహార సరఫరా మంత్రిత్వ శాఖ తన విడుదలలో అన్ని గోధుమ నిల్వ సంస్థలు గోధుమ స్టాక్ పరిమితి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం పోర్టల్‌లో స్టాక్ సమాచారాన్ని వారికి అందించాలని పేర్కొంది. అలాచేయని వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త ఆర్డర్ నోటిఫికేషన్ జారీ చేసిన 30 రోజుల్లోగా నిర్దేశిత స్టాక్ పరిమితికి మించి ఎక్కువ స్టాక్ ఉన్న వ్యాపారులు నిర్ణీత పరిమితిలోపు స్టాక్‌ను తీసుకురావాలని ప్రభుత్వం తెలిపింది. దేశంలో గోధుమలకు కృత్రిమ కొరత ఏర్పడకుండా చూసేందుకు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటాయని చెప్పింది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా నిశితంగా పరిశీలిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రిలయన్స్ రిఫైనరీ యూనిట్స్ తాత్కాలిక క్లోజ్!

**ముంబై, సెప్టెంబరు 15:** దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనసాగుతోంది. ఈగ్రూపు కంపెనీల్లో ఆయిల్ రిఫైనరీ యూనిట్లు కూడా ఓ భాగంగా ఉన్నాయి. రష్యా చమురు వల్ల భారీగా లాభపడుతున్న ఈ విభాగాన్ని మూసివేస్తున్నట్లు వచ్చిన వార్తలు కలకలం రేపాయి. తనిఖీ, నిర్వహణ కార్యకలాపాల కోసం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్‌కు అనుగుణంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ క్లారిటీ ఇవ్వడంతో ఇన్వెస్టర్లు ఊపిరిపీల్చుకున్నారు. ఇందులో భాగంగా జామ్ నగర్ ప్లాంట్‌లోని 3 యూనిట్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా జామ్‌నగర్ యూనిట్ ప్రఖ్యాతిగాంచింది. దీనిలో రోజుకు 1.4మిలియన్ బ్యారెల్స్ రిఫైనింగ్ సామర్థ్యంతో కూడిన 2 యూనిట్లున్నాయి. వీటిలో క్రూడాయిల్ డిస్టిలేషన్ యూనిట్‌ను ప్రస్తుతం నిలిపివేస్తున్నట్లు ఎక్స్ఛేంజీలకు కంపెనీ తెలిపింది. సుమారు ఏడువారాల పాటు మెయింటెనెన్స్ పనులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. మూసివేయనున్న 3 యూనిట్లు మినహా ఇతర విభాగాలు ఎప్పటిలాగే పనిచేస్తాయని రిలయన్స్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. ఈ చర్యల వల్ల జామ్ నగర్ కాంప్లెక్స్ మొత్తం కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం ఉండదని చెప్పింది. అయితే వీటి మూసివేత వల్ల కంపెనీ ముడి దిగుమతులు తగ్గి, గ్యాసోలిన్ మార్జిన్లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# నిఫ్టీ రికార్డు క్లోజింగ్

**ముంబై, సెప్టెంబరు 15:** దలాల్ స్ట్రీట్‌లో రికార్డుల మోత మోగింది. దేశీయ సూచీలు రికార్డుస్థాయిల వద్ద ఉత్సాహంగా ముగిసాయి. ప్రధానంగా బ్యాంకు, ఐటి, ఆటో షేర్లు భారీ లాభాలను ఆర్జించాయి. గత కొన్ని సెషన్లుగా దూకుడుగా ఉన్న నిఫ్టీ శుక్రవారం 20,200 పాయింట్ల మార్కును దాటింది. చివరికి సెన్సెక్స్ 320 పాయింట్లు పెరిగి 67,838.63 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89 పాయింట్లు పెరిగి 20,192 పాయింట్ల వద్ద నిలిచింది. ఎఫ్ఎంసిజి, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, రియాల్టీ 0.4-1శాతం చొప్పున క్షీణించగా, ఆటో, బ్యాంకు, ఫార్మా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 0.3-1 శాతం పెరిగాయి. బజాజ్ ఆటో, గ్రాసిమ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హీరో మోటో కార్ప్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ టాప్ గెయినర్స్‌గా ఉండగా, జియో ఫైనాన్షియల్, బిపిసిఎల్, ఏసియన్ పెయింట్స్, హిందుస్తాన్ యూనిలీవర్, టాటా కన్జ్యూమర్ వంటి షేర్లు టాప్ లూజర్స్‌గా నిలిచాయి.



## భారత్ మార్కెట్‌పై గ్లోబల్ లగ్జరీ బ్రాండ్ల ఆసక్తి!

**ముంబై, సెప్టెంబరు 15:** గ్లోబల్ లగ్జరీ బ్రాండ్లు గూచి, కార్టియర్, లూయిస్ విటన్ సహా ఇతర కంపెనీలు భారత్ మార్కెట్‌పై కన్నేశాయి. వేగవంతమైన వృద్ధిని సాధిస్తున్న భారత మార్కెట్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు లగ్జరీ బ్రాండ్లు భారత్ మార్కెట్‌కు క్యూ కడుతున్నాయి. దీనికోసం ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీకి చెందిన ముంబై, మాల్‌లో రిటైల్ స్థలాలను లీజుకు తీసుకోవడానికి ఒప్పందం చేసుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధితో పాటు దేశంలో పెరుగుతున్న మిలియనీర్లను దృష్టిలో పెట్టుకుని కంపెనీలు దేశీయ మార్కెట్లో పెద్ద ఎత్తున విస్తరించాలని భావిస్తున్నాయి. ఇంకా దజనుకుపైగా లగ్జరీ వినియోగవస్తువులబ్రాండ్లు ఈయేడాది పండుగ సీజన్‌కు దేశీయమార్కెట్లో అడుగుపెట్టేందుకు సిద్ధంగాఉన్నాయి. గత కొంతకాలంగా దేశంలోని చిన్నపట్టణాల్లో కూడా ప్రీమియం కొనుగోళ్లుపెరుగుతున్నాయి. అధిక ఆదాయమే దీనికి కారణం.

# సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పోరాడి ఓడిన భారత్

## ఆరుపరుగుల తేడాతో గెలిచిన బంగ్లాదేశ్

**కొలంబో, సెప్టెంబరు 16:** ఫైనల్‌మ్యాచ్‌కు ప్రాక్టీస్‌మ్యాచ్‌గా భావించిన భారత్ శుక్రవారం నిర్వహించిన బంగ్లా భారత్ మ్యాచ్‌లో ఆరుపరుగుల తేడాతో ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికిగాను 265 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్యఛేదనలో భారత్ చివరి వరకూ పోరాడినా 259 పరుగులకే ఆలౌట్ అయింది. చివరకు బంగ్లాదేశ్ ఆరు పరుగుల తేడాతో పోరాడి గెలిచింది. బంగ్లా జట్టులో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 85 బంతుల్లో ఆరుఫోర్లు మూడు సిక్స్‌లతో 80 పరుగులుచేసాడు. టౌహిత్ హృదయ్ 81 బంతుల్లో ఐదు ఫోర్లు రెండు సిక్స్‌లతో 54 పరుగులుచేసాడు. ముందుగా బ్యాటింగ్‌చేయడంతో బంగ్లాజట్టు 265 పరుగులవరకూస్కోరును లాగింది. చివరిలో నసుమ్ అహ్మద్ 44, మెహదీ హాసన్ 29 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో శార్దూల్‌ఠాకూర్ 65 పరుగులిచ్చి 3 వికెట్లుతీస్తే మహ్మద్ షమీ 35 పరకుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. ప్రసిద్‌కృష్ణ, అక్షర్‌పటేల్, రవీంద్రజడేజాకు తలో వికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లోనే ఓపెనర్ లిటన్‌దాస్‌నుమహ్మద్‌షమీ డకౌట్‌గా పంపించాడు. మరో ఓపెనర్ తన్జిద్ హాసన్‌ను శార్దూల్‌ఠాకూర్ క్లీన్ బౌల్డ్‌చేసాడు. క్రీజులోకి వచ్చిన అనముల్ హాక్‌ను నాలుగుపరుగులకే ఠాకూర్ పెవిలియన్‌చేరిస్తే మెహదీ హాసన్‌ను 13 పరుగులవద్ద అక్షర్‌పటేల్ ఔట్‌చేసాడు. దాంతో బంగ్లాదేశ్ 59 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈపరిస్థితిలో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ తౌహీద్ హృదయ్‌లు బంగ్లాదేశ్‌ను ఆదుకున్నారు. వీలుచిక్కనపుడల్లా బంతిని బౌండరీలకు తరలించారు. దీనికితోడు భారత ఫీల్డింగ్ తప్పులుకూడా వీరికి కలిసొచ్చాయి. ఇక భారత్ పరంగా చూస్తే శుభ్‌మన్‌గిల్ సెంచరీ వృధాఅయింది. అక్షర్‌పటేల్‌వీరోచిత పోరాటం విజయాన్ని తీసుకురాలేదు. 49.5 ఓవర్లలోనే 259 పరుగులకు ఆలౌట్ అయింది. ఇద్దరూ కూడా కీలక సమయాల్లో ఔట్ అయ్యారు. బంగ్లా బౌలర్లలో ముస్తఫిజుర్‌రహ్మాన్ మూడు వికెట్లతో చెలరేగితే తన్జిమ్ హసన్ షకీబ్ రెండు వికెట్లు తీసాడు.



# బంగ్లాతో మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ అరుదైన రికార్డు

**కొలంబో:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ కెప్టెన్ రోహిత్‌శర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. ఆసియాకప్ 2023లో భాగంగా బంగ్లాదేశ్‌తోజరుగుతున్న ఈ మ్యాచ్‌లో మెహిదీ హసన్ మీరజ్‌క్యాచ్ వన్డేల్లో 91వ క్యాచ్‌పట్టడంద్వారా హిట్‌మ్యాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలోను కలిపి 200 క్యాచ్‌మార్కును అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్‌కుముందు 34 మంది ఈ ఘనత సాధించారు. 449 మ్యాచ్‌ల్లో హిట్‌మ్యాన్ 200 క్యాచ్‌లుఅందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక క్యాచ్‌లు అందుకున్న రికార్డు లంకదిగ్గజం మహేళ జయవర్ధనేపేరిట ఉంది. జయవర్ధనే 652 మ్యాచ్‌ల్లో మొత్తం 440 క్యాచ్‌లు అందుకున్నాడు. ఈజాబితాలో రోహిత్‌కుముందు రాహుల్‌ద్రవిడ్ 334, విరాట్‌కోహ్లీ 303, అజహరుద్దీన్ 261, సచిన్ టెండూల్కర్ 256 లాంటి భారత ఆటగాళ్లు ఉన్నారు.



# వాటర్ బాయ్‌గా కోహ్లీ

**కొలంబో:** టీమిండియా తన చివరి సూపర్‌ఫోర్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడుతోంది. ఫైనల్‌కుముందు జరుగుతున్న ఈప్రాక్టీస్ మ్యాచ్‌లో కోహ్లీకి విశ్రాంతి ఇచ్చారు. దీంతో ఆతడు వాటర్‌బాయ్‌గా మారాడు. బంగ్లా ఆటగాడు అనముల్ హాక్ ఔట్ అయిన తర్వాత కోహ్లీమైదానంలో ఉన్న తన సహచరులకు నీళ్ల బాటిళ్లు తీసుకెళ్లాడు. ఆ సమయంలో ఆతడు పరుగెట్టిన తీరు ఫన్నీగా ఉంది. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో విరాట్‌కామెడీ టైమింగ్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. తాజాగా ఆసియాకప్‌లో బంగ్లాతో జరుగుతున్న మ్యాచ్‌లో కోహ్లీ వాటర్‌బాయ్ అవతారం అందరినీ నవ్వించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.